ప్రజాశక్తి

సోమవారం 20 అక్టోబర్ 2025 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



దీపావళి వేడుకల్లో పాల్గొన్న సిఎం చంద్రబాబు

'పున్నమి'లో దీపావళి వేడుకలు

పాల్గొన్న సిఎం చంద్రబాబు దంపతులు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: విజయవాడ పున్నమి ఘాట్‌లో ఆదివారం నిర్వహించిన దీపావళి వేడుకలు అంబరాన్నంటాయి. విజయవాడ ఉత్సవ్ నిర్వహించిన దీపావళి వేడుకలలో ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు పాల్గొన్నారు. అనాథ పిల్లలతో కలిసి దీపావళి పండుగను నిర్వహించారు. వేదికపై అనాథ పిల్లల మధ్య సీఎం చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి కూర్చుని కాసేపు వారితో గడిపారు. అనంతరం కార్యక్రమాన్ని



ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు గొప్ప విజయం అందించారన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా చెడుపై పోరాడుతూనే ఉన్నామన్నారు. ఆనాటి (మిగతా 2లో)

జోరు వర్షం

- చెరువులను తలపించిన రోడ్లు
- విజయవాడ జలమయం
- ఎటూ చూసినా మోకాళ్ల లోతు నీరు

వార్త 2లో



విజయవాడ గాంధీనగర్‌లో నీట మునిగిన రోడ్డు

మొదటిపేజీ తరువాయి

'పున్నమి'లో దీపావళి వేడుకలు



బీసెంట్ రోడ్డులో చిరువ్యాపారులు, కొనుగోలుదారులతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

సమాజాన్ని పీడిస్తున్న నరకాసురుని వధించిన రోజును నేటికీ మనమందరం దీపావళి పర్వదినంగా జరుపుకోవడం సంతోషాన్నిస్తుందన్నారు. 2019-24 మధ్య మన రాష్ట్రాన్ని ఒక రాక్షసుడు పట్టి పీడించాడని రాష్ట్ర ప్రజలు చైతన్యవంతులై ఓటు అనే ఆయుధంతో ఆ రాక్షసుడిని ఎన్నికలలో ఓడించారని గుర్తు చేశారు. మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి ప్రజల్లోకి వెళ్తే తన రాజకీయ జీవితంలో చూడని విధంగా 94 శాతం స్ట్రైక్ రేట్‌తో ఎన్నికల్లో విజయం సాధించటం జరిగిందన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీకి అన్ని పనులు జరుగుతున్నాయన్నారు. కూటమి పాలనలో ఏపీ అభివద్ధిలో దూసుకెళ్తొందని హార్షం వ్యక్తం చేశారు. మళ్లీ రాష్ట్రంలో వైకుంఠపాళి జరిగితే నాశనమవుతామని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా ఉన్న సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నిలబెట్టుకుంటున్నామని వెల్లడించారు. వెంటిలేటర్ పై ఉన్న ఆర్థికవ్యవస్థకు కేంద్రం ప్రాణం పోసిందని కొనియాడారు. 15 నెలల్లోనే ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టామని, సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ వల్ల సామాన్యులకు మేలు జరుగుతుందన్నారు. అమరావతిలో పనులు మళ్లీ ట్రాక్‌లో పడ్డాయని తెలిపారు. వచ్చే మూడేళ్లలో రాజధాని పనులు పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వఉద్యోగులకు సమయానికే వేతనాలు, పెన్షన్లు చెల్లింపులతో పాటు సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఫైర్ క్రాకర్స్ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు, వసంత కృష్ణ ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అంతకు ముందు సిఎం చంద్రబాబు బీసెంట్ రోడ్డులో పర్యటించారు. పలువురు చిరు, వీధి వ్యాపారులు, జనరల్ స్టోర్, చెప్పుల షాపు నిర్వాహకులతో మాట్లాడారు. జీఎస్టీ తగ్గింపు కారణంగా వస్తువుల ధరల తగ్గుదల గురించి ఆయా వర్గాల వారిని అడిగి తెలుసుకున్నారు. చింతజపూడి దుర్గారావు అనే వీధి వ్యాపారితో సీఎం చంద్రబాబు మాట్లాడారు. తాను ప్రమిదలు, జ్యూట్ బ్యాగులు విక్రయిస్తానని తెలిపారు. ఆయనకున్న సమస్యలను గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. మరో వీధి వ్యాపారి యక్కలి బాలకష్ణతో మాట్లాడారు. చదలవాడ వెంకటకృష్ణారావు అనే చెప్పుల షాపు యజమానితో మాట్లాడారు. వ్యాపారం నడుస్తున్న తీరు, చెప్పులపై జీఎస్టీ ఏ మేరకు తగ్గింది, విక్రయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. బట్టల షాపునకు వెళ్లి అందులో సేల్స్ గర్ల్‌గా పనిచేస్తోన్న గొడవర్తి లక్ష్మీ అనే మహిళతో ముఖ్యమంత్రి ముచ్చటించారు. అనంతరం కిరాణా షాపు వద్దకు వెళ్లి నిర్వాహకుడు బొడ్డు శ్రీనివాస్‌తో చంద్రబాబు మాట్లాడారు. నిత్యావసర వస్తువుల జీఎస్టీ తగ్గింపు ఎంత వరకు ఉందని, గతానికి ఇప్పటికీ ధరల వ్యత్యాసం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీసెంట్ రోడ్‌కు వచ్చిన కొందరు కొనుగోలు దారులతోనూ సీఎం మాట్లాడారు.



జోరు వర్షం

- చెరువులను తలపించిన రోడ్లు
- విజయవాడ జలమయం
- ఎటూ చూసినా మోకాళ్ల లోతు నీరు



విజయవాడ బస్టాండ్ సమీపంలో ప్రజలను తరలిస్తున్న రెస్క్యూ టీమ్

ప్రజాశక్తి-విజయవాడ: జోరున కురిసిన వర్షానికి విజయవాడ నగరం తడిచి ముద్దయింది. రహదారులన్నీ చెరువులను తలపించాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు కురిసిన భారీ వర్షానికి నగరంలోని ప్రధాన వీధులు, రోడ్లన్నీ తటాకాలుగా తయారయ్యాయి. రోడ్లపై రెండు అడుగులకు పైగా నీరు నిలిచిపోయింది. స్థానిక పిఎన్ బస్‌స్టేషన్ సమీప రైల్వే అండర్ పాస్‌లో, అలాగే కాళేశ్వరరావు మార్కెట్ సమీప రైల్వే అండర్ పాస్‌లో మోకాళ్ల లోతులో నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు జనం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పిఎన్ బస్‌స్టేషన్ సమీప రైల్వే అండర్ పాస్‌లో నిలిచిపోయిన నీటికి ప్రజల రాకపోకలు నిలిచిపోవడంతో రెస్క్యూ టీమ్ సాయంతో జనం బయటపడాల్సి వచ్చింది. ఆరుగురు పిల్లలను, మరికొందరు వృద్దులు మొత్తం 36 మందిని రెస్క్యూటీమ్ సురక్షితంగా బయటకు తీసుకొచ్చింది. విజయవాడలో వ్యాప్తంగా డ్రైయిన్లు, రహదారులపై నిలిచిపోయిన నీరు ఏకం కావడంతో ఎక్కడ గుంత, మిట్టా, మ్యాన్‌హోల్ అనేది తెలియక ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. మొగల్రాజపురం ఏరియాలోని కొండలపై నుంచి పెద్ద ఎత్తున వర్షపు నీరు దిగువకు ప్రవహించడంతో పాలీక్లీనిక్ రోడ్డు మొత్తం మోకాళ్ల లోతుకు పైగా నీరు రహదారిపై ప్రవహించింది. అలాగే వన్‌టౌన్‌లోని కొండలపై నుంచి భారీ ఎత్తున వర్షపు నీరు ప్రవహించడంతో చిట్టినగర్ ఏరియా ఆ ప్రాంతం మొత్తం జలమయం అయింది. కృష్ణలంక, రాణిగారితోట, పటమట, పటమటలంక, మహానాడు రోడ్డు, బెంజిసర్కిల్, ఎంజి రోడ్డు, ఏలూరు రోడ్డు, జిఎస్ రాజురోడ్డు, కాళేశ్వరరావు మార్కెట్ ఏరియా, అలాగే మ్యాంగో మార్కెట్ మొత్తం జలమయం అయింది. భవానీపురం హౌసింగ్‌బోర్డు కాలనీ, స్వాతి థియేటర్ రోడ్డు, కుమ్మరిపాలెం సెంటర్, విజయా పాలడైరీ సెంటర్, అలాగే సింగ్‌నగర్‌లోని కండ్రిక, వాంబేకాలనీ, ప్రకాష్‌నగర్ సెంటర్, ఆర్‌ఆర్‌పేట తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నీరు నిలిచిపోయింది. మాకినేని బసవపున్నయ్య మనిసిపల్ స్టేడియంకు వెళ్లే ప్రధాన రహదారి వర్షపు నీటితో నిండిపోయింది. ఆటోనగర్ బస్‌స్టేషన్‌లోకి నీరు చేరింది. సెంట్రల్ సిటీలోని పలు ప్రాంతాల్లోని రహదారులపై భారీ ఎత్తున నిలిచిపోయిన నీటితో పాదచారులు, వాహన చోదకులు తీవ్ర కష్టాలు పడ్డారు. అయితే ఆదివారం, సోమవారం దీపావళి వరుస సెలవులు కావడంతో విఎంసి అధికారులు, ఉద్యోగులు, క్షేత్రస్థాయి సిబ్బంది అందుబాటులో లేక వర్షపునీటిని బయటకు పంపించడానికి వీల్లేని పరిస్థితి నెలకొంది.

విజయవాడ రూరల్‌లో అత్యధిక వర్షం

ఈశాన్య రుతుపవనాల రాకతో ఎన్‌టిఆర్ జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు మోస్తారు నుంచి భారీ వర్షం కురిసింది. జిల్లా మొత్తంగా 746.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా విజయవాడ రూరల్‌లో 109.2 మిల్లీ మీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైంది. విజయవాడ ఈస్ట్ మండలం 98.2, నార్త్ మండలం 97.8, సెంట్రల్ మండలం 97.2, వెస్ట్ మండలం 97.2, జి కొండూరు 57.8, ఎ కొండూరు 30.4, విసన్నపేట 25.6, వీర్లుపాడు 22.2, రెడ్డిగూడెం 18.6, చందర్లపాడు 18.4, కంచికచర్ల 16.6, తిరువూరు 14.8, ఇబ్రహీంపట్నం 12.6, నందిగామ 12.4, వత్సవాయి 10.2, గంపలగూడెం 2.8, మైలవరం 2.4, జగ్గయ్యపేట 1.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. పెనుగంచిప్రోలు మండలంలో వర్షం కురవలేదు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

వర్షాలపై టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ: వర్షాలు, వరదలపై క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. ఆదివారం అధికారులతో కలెక్టర్ వర్షాలపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 9154970454తో కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 24/7 సమన్వయ శాఖల సిబ్బంది అందుబాటులో ఉండాలని కోరారు. డివిజన్ స్థాయిలోనూ కంట్రోల్ రూమ్‌లను క్రియాశీలం చేయాలన్నారు. కృష్ణా, బుడమేరు, మున్నేరులో ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. నదీ పరీవాహక, లోతట్టు ప్రాంతాలు, విజయవాడ అర్బన్ పరిధిలో కొండ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ తదితర శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలన్నారు. నదితో పాటు వాగులు, వంకల వైపు ప్రజలు వెళ్లకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. దీపావళి సందర్భంగా అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

దీపావళి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-విజయవాడ: దీపావళి పండుగతో ప్రజల జీవితాల్లో సరికొత్త కాంతులు నిండాలని, ప్రతిఒక్కరూ ఆనందోత్సాహాలతో సురక్షితంగా పండుగను జరుపుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర కమిషనర్ ధ్యానచంద్ర, నగర పోలీసు కమిషనర్ రాజశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం వేర్వేరు ప్రకటనలు విడుదల చేస్తూ వారు జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగని అన్నారు. ప్రతికూల శక్తులను తొలగించి కొత్త వెలుగులు తీసుకొచ్చే గొప్ప పండగ అని చెప్పారు. ప్రతిఒక్కరి జీవితంలో ఆనందం వెల్లివిరియాలని, జిల్లా, రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో పయనించాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. పర్యావరణానికి హాని కలిగించే టపాసులు కాకుండా దీప కాంతులతో దీపావళి పండుగ జరుపుకోవాలని వారు కోరారు.

గుంతలు పూడ్చరూ..!

ప్రజాశక్తి-తుళ్లూరు: రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు - రాయపూడి మధ్య ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. భారీ వాహనాల రాకపోకల కారణంగా రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. రాజధాని నేపథ్యంలో ఈ మార్గంలో నిర్మాణ సామాగ్రితో భారీ వాహనాలతో పాటు ఇసుక టిప్పర్లు, లారీలు, ట్రాక్టర్ల రాకపోకలు నిత్యం సాగుతుంటాయి. అమరావతి నుంచి విజయవాడ,గుంటూరు నుంచి రాజధానికి తుళ్లూరు - రాయపూడి మీదుగానే ఆర్ టి సి బస్సుల రాకపోకలు జరుగుతుంటాయి. ప్రైవేట్ విద్యాసంస్థలకు చెందిన బస్సులు కూడా ఈ మార్గం గుండానే వెళుతుంటాయి. పెద్ద సంఖ్యలో భారీ వాహనాల రాకపోకల వల్ల రోడ్డు గుంతలమయంగా మారిందని,వర్షం వచ్చినప్పుడు గుంతల్లోకి నీరు చేరి రాకపోకలకు మరింత ఇబ్బంది కలుగుతోందని వాహనదారులు అంటున్నారు. తాడికొండ నుంచి తుళ్లూరు, రాయపూడి వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు చెబుతున్నా ప్రస్తుత పరిస్థితుల దఅష్ట్యా తక్షణమే గుంతలను పూడ్చి వేయాలని వాహనదారులు కోరుతున్నారు.



నేడు గ్రీవెన్స్ రద్దు

ప్రజాశక్తి-విజయవాడ: ఈ నెల 20వ తేదీ సోమవారం దీపావళి పండగ సందర్భంగా కలెక్టరెట్‌తో పాటు డివిజన్, మున్సిపల్, మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజేఆర్‌ఎస్) కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. వచ్చే సోమవారం 27వ తేదీ నుండి పీజీఆర్‌ఎస్ కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని తెలిపారు. అలాగే విఎంసి ప్రధాన, జోనల్ కార్యాలయాలు, సచివాలయాల్లో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్‌ఎస్) కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. ఈ విషయాన్ని అర్జీదారులు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: విజయవాడ కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని మృతదేహం స్థానికంగా కలకలం రేపింది . పాల ఫ్యాక్టరీ సమీపంలో భీమన్న వారి పేట కొత్తూరు తాడేపల్లి రోడ్‌లో రాకేష్ మెడికల్ స్టోర్ వద్ద అనుమానాస్పద స్థితిలో మతి చెందిన యువకుని మృతదేహం స్థానికులను భయాందోళనలకు గురిచేసింది. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న టూటౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించిన అనంతరం శవపంచనామా నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి పేరు కారుకొనాడ శేఖర్, ఏలూరు జిల్లా నివాసిగా గుర్తించినట్లు తెలిసింది.



ఎంవి కృష్ణారావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : సినీ హీరో, కీర్తిశేషులు ఘట్టమనేని కృష్ణ సోదరుడు, ప్రముఖ సినీ నిర్మాత ఘట్టమనేని ఆదిశేషగిరిరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మండల వెంకటకృష్ణారావు శతజయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఆదివారం అవనిగడ్డకు విచ్చేసిన ఆయన రాజీవ్ సెంటర్లోని ఎంవీ కష్ణారావు విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేషగిరిరావుకు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండల వెంకట్రామ్ ఘన స్వాగతం పలికారు. సందర్భంగా ఆదిశేషగిరిరావు మాట్లాడుతూ మండలి కుటుంబంతో తమకున్న అను బంధం స్మరించుకున్నారు. డీసీఎం ఉప్పెన బాధితులను ఆదుకోవడానికి అప్పటి ఉమ్మడి రాష్ట్ర మంత్రి మండలి వెంకటకృష్ణారావు తన పదవిని సైతం త్యాగం చేసేందుకు సిద్ధపడి తనకు పదవుల కంటే కష్టాల్లో ఉన్న తన ప్రజలకు ఆర్తజన బంధువుగా నిలవటమే ముఖ్యమని స్పష్టం చేసి ఉప్పెన బాధితులను కన్నీరు తుడిచి అభాగ్యులకు అండగా నిలిచిన మహనీయుడు వెంకట కష్ణారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రముఖులు శీలం అశ్విని కుమార్, ఏం సి చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు పాల్గొన్నారు.



నాంచారమ్మ సేవలో ఆదిశేషగిరిరావు

ప్రజాశక్తి-కోడూరు : ప్రముఖ సినీ నిర్మాత ఘట్టమనేని ఆదిశేషగిరిరావు ఆదివారం కోడూరు మండలం విశ్వనాథపల్లిలోని శ్రీ అద్దంకి నాంచారమ్మ సేవలో తరించారు. కుటుంబ సమేతంగా ఆలయానికి వచ్చిన ఆదిశేషగిరిరావు, కుటుంబ సభ్యులు, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, కలిసి విశ్వనాథపల్లి శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. మనుమ రాంద్ర ఉయ్యాల వేడుకలు సందడిగా జరుపుకు న్నారు. అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అమ్మవారి విశిష్టతను గూర్చి వారికి వివరించారు. దేవాదాయ శాఖ అధికారిణి జయశ్రీ దుశ్శాలువాతో సత్కరించి, అమ్మవారి ప్రసాదాన్ని అందించారు.

హాస్టల్ విద్యార్థి మృతిపై విచారించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - గుడివాడ : మోపిదేవి మండలంలో గురుకుల పాఠశాల బీసీ హాస్టల్‌లో ఆరో తరగతి చదువుతున్న ఆరేవరపు భార్గవ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని అలాగే ఆ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్ఎఫ్ఐ కష్ణాజిల్లా కార్యదర్శి సమరం డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమరం మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో పచ్చకామెర్లు, మలేరియా ఇతర ప్రమాదకరమైన వ్యాధులు హాస్టల్ విద్యార్థులకు సోకుతున్నా ప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు ఎలాంటి వైద్య పరీక్షలు నిర్వహించలేదన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ పట్నం, గుంటూరు ప్రధానమైన



జిల్లాల్లో విద్యార్థులు అనారోగ్యన భారిన పడుతుంటే నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు ఈ నేడు కష్ణా జిల్లా మోపిదేవి మండలంలో గురుకుల పాఠశాలలో బీసీ హాస్టల్ లో ఉన్న విద్యార్థి మతి చెందటం చాలా బాధాకరమైన విషయం అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆ కుటుంబానికి ప్రభుత్వం ఆదుకుని భరోసా అందించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హాస్టల్లో ఉంటున్న విద్యార్థులందరికి మెరుగైన వైద్య పరీక్షలు అందించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు దోమ తెరలు ఇవ్వాలని, మెష్ డోర్లు ఏర్పాటు చేయాలని, తాగు నీరు పరిశుభ్రమైన ప్యూరిఫై వాటర్ అందించే విధంగా హాస్టల్లో సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు.

పలువురిని పరామర్శించిన విక్కుర్తి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రముఖ పారిశ్రామి కవేత్త, కూటమి నాయకులు, విక్కుర్తి వీర రాఘవయ్య ఫౌండేషన్ చైర్మన్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు మండలంలో పలువురిని పరామర్శించారు. ఆదివారం మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ భూపతి రేణుకయ్య మాతృమూర్తి భూపతి జానకమ్మ అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించారు. దీనితో శ్రీనివాస్ రేణుకయ్య ఇంటికి వెళ్లి ఆయన పరామర్శించి జానకమ్మ మృతికి సంతాపం తెలిపారు. అదే గ్రామానికి చెందిన భూపతి వెంకటపసవయ్య అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న శ్రీనివాస్ వెంకట బసవయ్యను పరామ ర్శించి అనారోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అవనిగడ్డ ఒకటో వార్డుకు చెందిన కమ్మిలి వెంకటేశ్వరరావు సతీమణి రాజ్యలక్ష్మి ఇటీవల అనారోగ్య కారణాలతో ఆకస్మికంగా మృతిచెందారు. శ్రీనివాస్ రావు



వెంకటేశ్వరరావు గహానికి వెళ్లి వెంకటేశ్వరరావును, వారి కుమారులు రాధాకష్ణ, ప్రతాపులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాజ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ వెంట విక్కుర్తిరాంబాబు, పులిగడ్డ చంద్ర, భూపతి నాంచారయ్య. రేపల్లె ముసలయ్య, భూపతి సాంబశివరావు, బొప్పన రమణ తదితరులు పాల్గొన్నారు.

దీపావళి సరికొత్త కాంతులు నింపాలి : మంత్రి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : చీకటిని తరిమికొట్టి వెలుగులను నింపే ఈ దీపావళి ప్రజలందరి జీవితాల్లో సరికొత్త కాంతులు నింపాలని, ప్రతి ఒక్కరూ ఆనందో త్సాహాల మధ్య సురక్షితంగా వెలుగుల పండుగ జరుపుకోవాలని



రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. ఈసందర్భంగా రాష్ట్ర, జిల్లా ప్రజలకు ఒక ప్రకటనలో ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజల జీవితాల్లో అజ్ఞానపు చీకట్లను తొలగించాలి : కలెక్టర్

ఈ దీపావళి ప్రజల జీవితాల్లో అజ్ఞానపు చీకట్లను తొలగించి, సంతోషపు వెలుగులు నింపాలని, ప్రభుత్వ పథకాల లబ్ధి పొంది శుభం చేకూర్చాలని కోరుకుంటూ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో జిల్లా ప్రజలకు దీపావళిశుభాకాంక్షలు తెలిపారు.



ఆనందంగా జరుపుకోవాలి : ఎస్పీ

ప్రమాదాలకు తావు లేని ప్రశాంతమైన వాతా వరణం మధ్యలో కుటుంబ సభ్యులందరి సమక్షంలో ఆనందభరితంగా ఈ దీపావళి పండుగను జరుపు కోవాలని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, కృష్ణాజిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఆనందాలను, సంతోషాలను, కొత్త కాంతులను తీసుకురావాలని, అలాగే దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకోవాలని తెలిపారు.



దీపాలవళి నూతన విజయాలు అందించాలి : వెనిగండ్ల

ప్రజాశక్తి-గుడివాడ : దీపావళి చెడుపై మంచి సాధించినందుకు విజయానికి సంకేతంగా నిర్వహిస్తారని అలాంటి దీపావళి నూతన విజయాలను అందించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కార్యాలయం ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చేసిన ప్రకటనలో గుడివాడ నియోజకవర్గ ప్రజలకు దీపావళి శు భాకాంక్షలను ఎమ్మెల్యే తెలియజేశారు.

17 మంది పేకాటరాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు నియోజక వర్గం తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని కానూరు తులసి నగ్ లో, ఒక ఇంట్లో పేకాట ఆడుతున్నారని సమాచారంతో పెనమలూరు సిఐ వెంకటరమణ, ఎస్ఐ రమేష్ తన సిబ్బందితో కలిసి దాడి చేసి 17 మందిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.3,10,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిని కోర్టు ముందు హాజరు పరుస్తామని తెలిపారు.

రేపు విద్యుత్ అదాలత్

ప్రజాశక్తి-ఉయ్యూరు : కన్స్యూమర్స్ గ్రీవెన్స్ రెడ్రెసల్ ఫోరం (సీజీఆర్ఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం ఉదయ 10:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటవరకు విద్యుత్ అదాలత్, అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏపీసీపీడీసీఎల్ ఉయ్యూరు డివిజన్ ఈఈ బి.సుధాకర్ తె లిపారు. సీజీఆర్ఎఫ్ చైర్మన్ ఎన్. విక్టర్ ఇమ్మానుయేల్, ఫార్మర్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జ డ్జి. ఫోరం సభ్యులు, జిల్లా ఎస్ఈ ఇతర అధికారులు పాల్గొంటారని తెలిపారు. డివిజ న్ పరిధిలో విద్యుత్ వినియోగదారులు ఫిర్యాదులను లిఖిత పూర్వకంగా సర్వీస్ కనక్ష న్ నంబరు, పూర్తి అడ్రస్తోతో పాటు సెల్ నంబరుతో హాజరై సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. వినియోగదారులు ఈఅవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



పిచ్చిచెట్లు తొలగింపు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని చినపులి పాక గ్రామ శ్మశాన వాటికలో జంగిల్ క్లియరెన్స్ చేసేందుకు కుమ్మమూరు గ్రామానికి చెందిన టిడిపి జిల్లా మాజీ తెలుగు యువత అధ్యక్షులు రామినేని వెంకట కుటుంబ నరసింహారావు (కుటుంబయ్య) రూ. 2లక్షల వితరణ ఇచ్చారు. హిందూ, ఎస్సీ శ్మశానవాటికలు బాగు చేయాలని గ్రామస్తుల అభ్యర్థన మేరకు ఆదివారం కుటుంబయ్య జెసిబిని ఏర్పాటు చేసి జెంగిల్ క్లీరెన్స్ పనులు చేపట్టారు. మండల టిడిపి అధ్యక్షులు వీరపనేని శివరాం ప్రసాద్, బొడ్డపాడు గ్రామ సర్పంచ్ మూడే శివశంకర్, చిన్నపిల్లపాక గ్రామ టిడిపి అధ్యక్షులు మరీదు నాగేశ్వరరావు, ధర్మారావు తిరుపతయ్య, బెజవాడ వెంకటేశ్వరరావు, మార్గం శ్రీరామమూర్తి, పరిచే ఆరోగ్యం కాబోలు కాంతారావు, కార్యదర్శి సురేష్ తదితరులు ఈ జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మోపిదేవిలో షాపుకు అనుమతి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలంలో ఒక షాపుకు టెంపరరీ పర్మిషన్ ఇచ్చినట్లు మోపిదేవి మండల తాహశీల్దార్ ముప్పరి శెట్టి హరినాథ్ ఆదివారం తెలిపారు. మోపిదేవి హై స్కూల్ ముందు గ్రౌండ్లో ఈ టెంపరరీ రెండు రోజులుగాను దీపావళి ముందు గుండు సామాను అమ్ముకునేందుకు పరిమిషన్ ఇచ్చినట్లు తెలిపారు. లైసెన్స్ కోసం దరఖాస్తు ఒకటే వచ్చిందని, ఒక షాపుకు విసంశెట్టి ప్రవీణ్ కు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అలాగే మోపిదేవి మండలంలో రెండు పర్మినెంట్ షాపులు ఉన్నాయని తెలిపారు. పర్మినెంట్ షాపులు మోపిదేవి బైపాస్ రోడ్‌లో ఒకటి ఉందని, మరొకటి పెదప్రోలు చెరువు దగ్గర ఉందని తెలిపారు. మోపిదేవి హైస్కూల్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన షాపును తాసిల్దార్ హరినాథ్ బాబు పరిశీలించారు.



పేర్ని నాని వ్యాఖ్యలపై ఖండన

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మంత్రి కొల్లు రవీంద్రపై మాజీ మంత్రి పేర్ని నాని అవాకులు చవాకులు పేలడంపై నియోజకవర్గ టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొల్లు రవీంద్రపై పేర్ని నాని చేసిన నిరాధార ఆరోపణలను ఖండిస్తూ ఆదివారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కుంచే నాని, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం, టీడీపీ నగర అధ్యక్షులు లోగిశెట్టి వెంకట స్వామి, మాజీ ప్రధాన కార్యదర్శి పిప్పళ్ల కాంతారావు లు మాట్లాడారు. చేపల మార్కెట్ వద్ద మంత్రి కొల్లు రవీంద్ర నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ కోసమే బెల్లపుకొట్ల సందు, సామాస్ పక్క సందును విస్తరిస్తున్నట్టు పేర్ని నాని ఆరోపించడం సిగ్గు చేటన్నారు. 2011లో పేర్ని నాని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తయారు చేసిన మాస్టర్ ప్లాన్ ప్రకారమే రోడ్ల విస్తరణకు అధికారులు నోటిఫికేషన్ ఇచ్చారన్న వాస్తవాన్ని ఆగ్రహించాలన్నారు. నియోజకవర్గ అభివద్ధే లక్ష్యంగా కొల్లు రవీంద్ర పని చేస్తున్నారన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర తన ఆస్తులను రెట్టింపు చేసుకోవడానికి రోడ్ల విస్తరణ చేస్తున్నారని పేర్ని నాని చేసిన వ్యాఖ్యలు అతని అవివేకాన్ని తెలియజేస్తున్నా యన్నారు. 2006లో జిల్లా పరిషత్ నుండి కోనేరుసెంటర్, కోనేరుసెంటర్ నుండి నాగపోతురావు సెంటర్ వరకు చేపట్టిన రోడ్డు విస్తరణలో షాపులు పోగొట్టుకున్న ఒక్కరికైనా నష్టపరిహారం ఇచ్చారా..? అని ప్రశ్నించారు. ఫ్యూచర్ సిటీగా మారబోతున్న మచిలీపట్నంలో రోడ్ల విస్తరణకు మంత్రి కొల్లు రవీంద్ర పూనుకున్నారన్నారు. ప్రధాన రోడ్లు విస్తరణ చేయడం వల్ల ట్రాఫిక్ సమస్య పరిష్కారం కావడంతోపాటు నగర రూపురేఖలు మారుతాయన్నారు. ఇప్పటికై పేర్ని నాని తన మాయ మాటలు, మోసపూరిత విధానాలను కట్టబెట్టాలని హితవు పలికారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

జాతీయ రహదారిపై తొలగని వర్షపు నీరు



ప్రజాశక్తి-మైలవరం : మైలవరంలో ఏ చిన్నపాటి వర్షం పడినా విజయవాడ బైపాస్ రోడ్డు పెట్రోల్ బంక్ వద్ద వర్షపు నీరు నిల్వ ఉండటంతో స్థానికులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ఈ జాతీయ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు విజయవాడ నుండి ఛత్తీస్‌ఘడ్, నూజివీడు, విసన్నపేట తదితర ప్రాంతాలకు వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. చిన్నపాటి వర్షానికే రోజుల తరబడి వర్షపు నీరు అర కిలోమీటరు వరకు నిల్వ ఉంటుంది. దీంతో మురుగుగా ఏర్పడి దుర్వాసన రావడంతోపాటు దోమలు వృద్ధి చెందుతున్నాయి. దోమల దాడితో వ్యాధుల బారిన పడుతున్నామని సమీప ప్రాంతాల వాసులు వాపోతున్నారు. రహదారి ఇరువైపులా డ్రైనేజీ మార్గం లేకపోవడంతో వర్షపు నీరు రహదారిపై నిలిచిపోతుంది. దీంతో వాహనాలు రాకపోకలు సాగిస్తున్న సమయంలో వర్షపు నీరు చింది పాదచారులపై పడటంతో ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు వాపోతున్నారు. సంవత్సరాలుగా సమస్య వేధిస్తున్నా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవరు కన్నెత్తి చూడకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు తెలిపారు. అధికారులు స్పందించే జాతీయ రహదారిపై నీరు నిలవకుండా మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

రామరాజ్య నగర్‌లో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : విజయవాడ గొల్లపూడి శివారు రామరాజ్య నగర్ లో ఆదివారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగింది. పెయింటింగ్లో కలిపే థిన్నర్ గిడ్డంగిలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో చుట్టుపక్కల ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం. ఒకరికి తీవ్ర గాయాలు కాగా, ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వారిని ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

చిట్టీల పేరుతో మోసం చేసిన వ్యక్తి లొంగుబాటు

ప్రజాశక్తి-వత్సవాయి : పెనుగంచిప్రోలు గ్రామంలో బంగారం, చిట్టీల పేరుతో ఘరానా మోసం చేసిన చిన్నం దుర్గారావు ఆదివారం జగ్గయ్యపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎదుట లొంగిపోయారు. గత పది రోజుల క్రితం దుర్గారావు కుటుంబంతో పరారైన విషయం తెలిసిందే.. ఈ నేపథ్యంలో ఆయనపై పోలీసు స్టేషన్‌లో పలు కేసులు నమోదయ్యాయి. సుమారు రూ.5 కోట్లకు పైగా నిరు పేదలను మోసం చేసి పారిపోయినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. దీంతో జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, స్థానిక ఎస్ఐ కె.అర్జున్ ఆధ్వర్యంలో మూడు బృందాలుగా ఏర్పడి దుర్గారావు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో దుర్గారావు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఆయనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సిఐ తెలిపారు.

ఓరియంట్ ఎలక్ట్రిక్ లైటింగ్ ఉత్పత్తులు ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సీకేఏ బిర్లా గ్రూప్‌లో భాగమైన ఓరియంట్ ఎలక్ట్రిక్ లిమిటెడ్, పండుగ సీజన్ ప్రారంభంలో అభివద్ధి చెందుతున్న వినియోగదారుల ప్రాధాన్యతలు, ప్రాంతీయ ధోరణులను దష్టిలో ఉంచుకుని రూపొందించిన సమగ్ర శ్రేణి లైటింగ్ ఉత్పత్తులను స్వీకరించినట్లు సంస్థ ప్రతినిధి యు.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అభిమానులలో తన నాయకత్వాన్ని కొనసాగిస్తూ లైటింగ్ విభాగం కంపెనీకి కీలకమైన వృద్ధి చోదకంగా మారిందని తెలిపారు. ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో, బ్రాండ్ నిర్మాణంలో పెట్టుబడులు మార్కెట్ వాటాలో స్థిరమైన వద్ధికి దారితీసిందని అన్నారు. వినియోగదారుల ఇటీవలి పోకడలు శక్తి సామర్థ్యం, అధికవాటేజ్, చూసేందుకు సౌకర్యంగా ఉండే డిజైన్‌ను మిళితంచేసే లైట్ల వైపు మార్పును చూపిస్తున్నాయని తెలిపారు.

టపాసులు పేలేనా?

- అకాల వర్షంతో అయోమయంలో వ్యాపారులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లి శివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాల్లో శనివారం రాత్రి కురిసిన అకాల భారీ వర్షంతో బాణసంచా విక్రయ దారులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఇక్కడ ఏర్పాటు చేసిన ఐదు దుకాణాలు ఆది, సోమవారాల్లో బాణసంచా విక్రయించేందుకు శనివారం



నందిగామలో బాణాసంచా షాపు

రాత్రి సరుకు సిద్ధం చేసి షాపుల్లో సర్దు కుంటున్నారు. భారీ వర్షానికి ప్రాంగణం మొత్తం నీటితో నిండిపోయి చెరువులా మారింది. స్వల్పంగా బాణసంచా తడిసి పోయిందని వ్యాపారులు చెబుతున్నారు. నిలిచిపోయిన నీటిని ఆదివారం ఉదయం మోటార్లతో తోడించే ఏర్పాటు చేశారు. వర్షం నీరు నిలిచి ఉండటం, బురద వల్ల కొనుగోలుదారులు వచ్చే పరిస్థితి ఉండదని వ్యాపారులు వాపోతున్నారు. లక్షలు పెట్టుబడి పెట్టి బాణసంచా తెచ్చామని, వరుణుడు కరుణించక పోతే ఈ ఏడాది తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాశక్తి- నందిగామ : గతవారం నుండి వర్షం లేదు.. టపాసుల వ్యాపారానికి అడ్డే లేదు.. అంటూ టపాసుల వ్యాపారంపై దృష్టి పెట్టి వివిధ శాఖల అధికారుల అనుమతులను తీసుకొని ఆదివారం ఉదయం వ్యాపారం మొదలుపెట్టారో? లేదో? వ్యాపారులకు వర్ణ దేవుడు పర్మిషన్ ఇవ్వలేదు. నందిగామలోని అయ్యప్ప స్వామి దేవాలయం వెనుక భాగంలో (చందర్లపాడు నందిగామ మెయిన్ రోడ్డుకు



ఇబ్రహీంపట్నంలో వర్షం నీటిలో ఉన్న షాపు

ఆనుకుని ఉన్న) దేవాలయం భూమిలో దేవాలయ అధికారుల పర్మిషన్‌లతో స్టాళ్ల ఏర్పాటు చేశారు. మొత్తం 18 స్టాళ్ల ఏర్పాటు చేయగా ఒక్కో స్టాల్ ఏర్పాటుకు సుమారు రూ.50 వేల పైచిలుకు ఖర్చు పెట్టారు. ఆదివారం ఉదయం ఉత్సాహంగా వ్యాపారం మొదలుపెట్టిన వారిని వర్షం వెంటాడింది. ఒక్కసారిగా కురిసిన వర్షానికి నందిగామ పట్టణంలోని ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. లక్షలు పెట్టుబడులు పెట్టిన మతాబుల వ్యాపారుల గుండెల్లో భయాందోళనలు మొదలయ్యాయి. ఏదేమైనా ఆదివారం, సోమవారం జరిగే మతాబుల వ్యాపారాలకు వరుణ దేవుడు కరుణిస్తేనే వ్యాపారం సాగుతుంది. లేదంటే తీవ్ర నష్టాలు ఉంచి చూడాల్సి వస్తుంది.

బెజవాడ రాజారావు స్కూల్‌పై దాడి హేయం

- స్కూల్ కరస్పాండెంట్ రాజారావు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే విద్యాలయాలపై భౌతిక దాడులకు పాల్పడటం హేయమైన చర్య అంటూ బెజవాడ రాజారావు స్కూల్ వ్యవస్థాపకులు బెజవాడ రాజారావు అన్నారు. ఈ నెల 18న అయ్యప్ప దీక్ష మాల స్వీకరించిన తమ విద్యార్థులు దుస్తుల ధారణ విషయంలో తలెత్తిన వివాదం, అనంతరం బెజవాడ రాజారావు స్కూల్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ స్కూల్ యాజమాన్యం ఆదివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా బెజవాడ రాజారావు స్కూల్ ఉన్నత విద్యా ప్రమాణాలు పాటిస్తూ నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది పెద్దప్రోలు నిహాల్ (ఏడవ తరగతి), పెద్దప్రోలు హర్ష (ఐదవ తరగతి) తమ స్కూల్లో చేరారని తెలిపారు. ఇరువూరు విద్యార్థులు అయ్యప్ప మాల ధారణ దుస్తులు ధరించి తరగతి గదులకు హాజరైన క్రమంలో స్కూల్ యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులు మోహన్, రాజ్యలక్ష్మిని పాఠశాలకు పిలిపించి తమ స్కూలు నిబంధనలకు అనుగుణంగా ముందుగా అయ్యప్ప మాల దుస్తులు ధరించి వాటిపై స్కూల్



యూనిఫామ్ వేసుకొని పాఠశాలకు హాజరు కావాలని తెలిపిందన్నారు.

ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు తొలుత ఒప్పుకున్నారని, కొద్దిసేపటి తరువాత పలువురు అయ్యప్ప మాల ధారులతో వచ్చి తమ స్కూల్‌పై దాడి చేశారని తెలిపారు. ఇలాండి దాడులు సరికాదన్నారు. తమ స్కూల్‌పై దాడి జరిగిన క్రమంలో భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా ఉండేందుకు పోలీసులకు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో బెజవాడ రాజారావు స్కూల్ సెక్రెటరీ బెజవాడ శ్యాం ప్రసాద్, స్కూల్ ప్రిన్సిపల్ కే లక్ష్మీ ప్రసన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నీట మునిగిన హౌసింగ్ బోర్డ్ కాలనీ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి విద్యాధరపురం, భవానీపురంలోని పల్లపు ప్రాంతాలు నీటమునిగాయి. క్రాంబే రోడ్డులోని అటల్ బిహారీ వాజ్ పాయ్ పార్క్, తదితర ప్రాంతాలలో ప్రధాన రహదారి నీటమునిగింది. ప్రియదర్శినికాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీలోని పలు వీధులు వాన నీటితో నిండిపోయాయి. దీంతో ప్రజల సాధారణ జీవనానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వ యంత్రాంగం భవానీపురంలో డ్రైనేజి వ్యవస్థను సరిదిద్దాలని స్థానికులు కోరుతున్నారు. కొద్దిపాటి వర్షానికి తమ ద్విచక్రహనాలు నీట మునుగుతున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. భవానీపురంలో డ్రైనేజి వ్యవస్థను సరిదిద్దాలని భవానిపురం వాసులు స్థానిక శాసనసభ్యున్ని కోరుతున్నారు

స్కోడా ఇండియా కొత్త ఆక్టేవియా ఆర్ఎస్ కారు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

25 ఏళ్ల ప్రయాణాన్ని సంబరాలుగా జరుపుకుంటున్న సందర్భంగా స్కోడా ఆటో ఇండియా, నిజమైన లెజెండ్ అయిన సరికొత్త ఆక్టేవియా ఆర్ఎస్ మోడల్‌ను తిరిగి తీసుకొచ్చిందని సంస్థ డైరెక్టర్ ఆశిష్ గుప్తా తెలిపారు. నగరంలోని స్కోడా షోరూమ్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. పూర్తిగా-నిర్మించిన యూనిట్‌గా పరిమిత సంఖ్యలో అందుబాటులో ఉన్న ఆక్టేవియా ఆర్ఎస్, సరిలేని డ్రైవింగ్ డైనమిక్స్‌ని, బోల్డ్ డిజైన్‌ను, ఇంకా ఎక్కడా తగ్గని ఆర్ఎస్ స్పిరిట్‌ను అందిస్తుందని అన్నారు.

బాణాసంచా దుకాణాల పరిశీలన

ప్రజాశక్తి-వత్సవాయి

దీపావళి సందర్భంగా తాత్కాలికంగా బానిసంచే దుకాణాలు ఏర్పాటు చేసేవారు భద్రత నిబంధనలను తప్పకుండా పాటించాలని తాసిల్దార్ ఏ శాంత లక్ష్మి అన్నారు. పెనుగంచిప్రోలులో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలను పరిశీలించారు బాణసంచా దుకాణాలు ఏర్పాటు కోసం ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్న వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు నిబంధనలను పాటించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

ఎమ్మెల్యే అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధం

- కొలికపూడిపై సొంత పార్టీ నేతల ఆగ్రహం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరులో చేస్తున్న అవినీతి, అక్రమాలపై బహిరంగంగా నిరూపించటానికి తామంతా సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకు స్థానిక టిడిపి నేతలు సవాల్ చేశారు. తిరువూరు మండలంలోని జి.కొత్తూరులో ఎమ్మెల్యే శనివారం రాత్రి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సూరపనేని రాజా తిరువూరు నియోజకవర్గం మొత్తం తిరిగి నామినేటెడ్ పోస్టులు అమ్ముకున్నాడని, ఎంపీ పిఏ కిషోర్ మొత్తం దందా నడిపిస్తున్నాడని, ఇసుక, రేషన్ మాఫియా చేస్తున్నారని అధిష్టానం వద్దే తాడో పేడో తేల్చుకుంటానని ఎమ్మెల్యే అన్నారు. ఈ వ్యాఖ్యలపై టిడిపి మండల అధ్యక్షులు దుబ్బాకు వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు చెరుకూరి రాజేశ్వరరావు, గద్దె వెంకటేశ్వరరావు, కంచి రఘు, అలవాల రమేష్ రెడ్డి, సుబ్రమణ్యం, మోదుగు వెంకటే శ్వరరావు తదితరులు ఆదివారం టిడిపి కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఖండిస్తూ ఎమ్మెల్యేపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం



చేశారు. తిరువూరు నియోజకవర్గంలో మట్టి, ఇసుక అమ్ముకొని ఎంత సంపాదించావో, మద్యం వ్యాపారుల నుండి, బదిలీపై వచ్చిన ఉద్యోగస్తుల నుండి ఎంతెంత డబ్బులు వసూలు చేశావో, తిరుపతి లెటర్లను ఎంతెంతకు అమ్ము కుంటున్నావో, ఇంకా అనేక అక్రమాలు గురించి మాదగ్గర ఆధరాలు ఉన్నాయని, వాటిని బహిరంగంగా నిరూపించడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని, మీరు కూడా సిద్ధమేనా? అని సవాల్ చేశారు. సీనియర్ నాయకుల పట్ల గౌరవం లేకుండా వ్యవహరిస్తూ పార్టీని భ్రష్టు పట్టించడానికి ప్రయత్నాలు చేస్తున్న ఎమ్మెల్యేను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని నాయకులు అధినేత చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

వర్షంతో బాణాసంచా దుకాణాలు వెలవెల



అవనిగడ్డలో వెలవెలబోతున్న దుకాణాలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : దీపావళికి బాణ సంచా వ్యాపారం సాగించుకోవచ్చునని ఆశపడ్డ వ్యాపారస్తుల ఆశలపై భారీ వర్షం నీళ్ల చల్లింది. ప్రతి ఏడాది అవనిగడ్డలోని ప్రభుత్వ కళాశాలలో బాణసంచా విక్రయాల షాపులు ఏర్పాటు చేసుకోవడానికి పోలీస్, ఫైర్, రెవెన్యూ అధికారులు అవకాశం కల్పిస్తారు. ఈ ఏడాది కూడా ఆ ప్రాంతంలోనే షాపులో ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించగా. ఆదివారం తెల్లవారుజాము నుండి భారీ వర్షం కురియడంతో వ్యాపారస్తులు ఆందోళనకు గురవుతు న్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి ఇతర ప్రాంతాల నుండి మందు గుండు సామాగ్రి, తెచ్చి విక్రయాలు జరుపుకుంటారు. వర్షం దెబ్బకు పండుగ కూడా అంతంత మాత్రం గానే జరుపుకునే అవకాశం ఉండటంతో పాటు బాణసంచా విక్రయాలు కూడా తగ్గిపోతాయని వర్షంలో బాణసంచా విక్రయాలు పడిపోతాయని వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . ఆదివారం ఎక్కడ షాపుల వద్ద పండుగ వాతావరణం కనిపించకపోవడంతో షాపులు వెలవెల బోతున్నాయి. **ప్రజాశక్తి-మొవ్వ** : అల్పపీడనంతో శనివారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షం దీపావళి బాణాసంచా దుకాణాల ఏర్పాటుకు అడ్డంకిగా మారింది. దీంతో కొన్ని చోట్ల సకాలంలో దుకాణాలను లైసెన్స్ దారులు ఏర్పాటు చేసుకోలేకపోయారు. మొవ్వ మండలానికి అనుమతులు లభించిన తొమ్మిది దుకాణాలలో అధిక శాతం ఇంచుమించు అదే స్థాయిలో కొనసాగింది. పూర్వంలో మాదిరిగా కాకుండా ప్రస్తుతం బాణాసంచా విక్రయాలకు రెండు రోజులైన ఆది, సోమవారంలలో మాత్రమే అనుమతులు లభించడంతో లైసెన్సు దారులపరిస్థితి అయోమయంగా మారింది. కొన్ని దుకాణాలలో ఎమ్మార్పీ రేటుపై 80 శాతం డిస్కౌంట్ ఇస్తామంటూ వాట్సాప్ ప్రచారాలు విస్తతంగా జరుగుతున్న వాతావరణ అనుకూలంగా లేకపోవడంతో కొనుగోలుదారులు సైతం ఆసక్తి చూపలేకపోతున్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ :** దీపావళి పండగ రోజుల్లో జోరున కురుస్తున్న వర్షానికి ప్రజలు, మందు గుండు సామాగ్రి అమ్మకం దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శనివారం రాత్రి నుంచి కురిసిన వర్షం దాటికీ బందరు రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీపావళి క్రాకర్స్ అమ్మకాలు సాగించే వాళ్ళకి నేషనల్ కాలేజీ గ్రౌండ్లో దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇవ్వగా శనివారం మధ్యాహ్నం వరకు వర్షపు చినుకులు పడుతూనే ఉండడంతో గ్రౌండ్ వెలవెలబోయి కనిపించింది.



విరిగిన విద్యుత్ స్తంభం

గన్నవరంలో భారీ వర్షం

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : శనివారం రాత్రి కురిసిన భారీ వర్షం వలన గన్నవరం మండలంలో విద్యుత్ స్తంభాలు విరిగి పడిపోవడంతో 10 గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. చిక్కవరం నుండి కొత్తగూడెం మధ్య, అలాగే చిక్కవరం నుండి వీరపనేనిగూడెం మధ్య ఉన్న రహదారిపై 33 కెవి విద్యుత్ స్తంభాలు భారీగా ఒరిగి విరిగినట్లు స్థానికులు తెలిపారు. ఈ స్తంభాల ఆధారంగా ఉన్న మట్టిని రోడ్డు వేస్తున్న కాంట్రాక్టర్ రోడ్డు అంచుకు వేసినందున స్తంభాలకు తగినంత ఆధారం లేకపోయింది. దీంతో పెను గాలి, వర్షంతో స్తంభాలు విరిగి పడిపోయినట్లు తెలిపారు. ఈ సంఘటన తరువాత శనివారం రాత్రి 11 గంటల నుంచి సుమారు పది గ్రామాలు విద్యుత్ వినియోగం లేకుండా చీకటిలో మగ్గిపోవలసి వచ్చిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన తెలిసిన వెంట నే, ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏ.ఈ.ఈ.), అసి స్టెంట్ ఇంజనీర్ (ఏ.ఈ.), లైన్మెన్లు, సిబ్బంది మరమ్మతు పనులపై దృష్టి సారించి విరిగిన స్తంభాలను మార్చి, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్నారు.

అలాగే మండలంలోని విఎన్‌పురం కాలనీ, బీబీ గూడెం, గోపవరపు గూడెం రోడ్డు భారీ వర్షం వల్ల పూర్తిగా నీటిలో మునిగిపోయి, చెరువులుగా తలపిస్తో న్నాయి. రహదారులపై నీటి గుంటలు ఏర్పడటంతో ప్రజలు ఇళ్ళనుండి బయటకు రావడానికి ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఏర్పడింది. డ్రైనేజీ వ్యవస్థ లోపం కారణంగా ఇలా చాలా ప్రాంతాల్లో నీరు చేరి వర్షం పడిన ప్రతి సారీ ఇబ్బంది పడవలసి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



విఎన్‌పురంలో వర్షపు నీరు

మోపిదేవి ఆలయం కిటకిట

ప్రజాశక్తి-మోపిదేవి : ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. దీపావళి సెలవులు ఆదివారం కలిసి రావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వేకువ జామున చేరుకుని స్వామివారికి మొక్కుబళ్ళు చెల్లించుకున్నారు. స్వామి వారి నాగపుట్టలో పాలు పోసేందుకు భక్తులు బార్లు తీరారు. స్వామివారికి అభిషేకాలు, శాంతి కళ్యాణంలో భక్తులు పాల్గొని జరిపించారు. అలాగే సర్ప దోష నివారణ పూజలు భక్తులు చేయించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులు స్వామివారి అన్న ప్రసాదం స్వీకరించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ



వరప్రసాదరావు ఆధ్వర్యంలో అర్చక బందం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అధికారులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

మధుమేహ రోగులకు ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యాన స్థానిక లయన్స్ సేవాభవన్‌లో ఆదివారం ఉచిత మధుమేహ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రోగులకు గుడివాడకు చెందిన వైద్యురాలు గవిర్నేని రజినీ వైద్య పరీక్షలు చేశారు. దాతలు నర్రా గంగాధరరావు(వెస్టిండీస్), కొసరాజు బాపయ్య చౌదరి, వల్లభనేని రామకష్ణ ఆర్థికసాయంతో నిర్వహిం చిన ఈ శిబిరంలో 99 మందికి పరీక్షలు జరిగాయని లయన్స్ చైర్మన్ పెరుమాళ్ళ తెలిపారు. 15 రోజులకు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

సరిపడా ఉచిత మందుల్ని రోగులకు పంపిణీ చేశారు. లయన్స్ ప్రతినిధులు వైపీసీ ప్రసాద్, మూల్పూరి సుధ తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి-పామర్రు : ఆధ్యాత్మికతతో మనిషిలో ఏకాగ్రత పెరిగి సత్ప్రవర్తన అలవడుతుందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు.మండల పరిధిలోని జమీగొల్వేపల్లి గ్రామంలో సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ సంఘం మందిరంలో నూతనంగా నిర్మించిన పులిపీఠను ఆదివారం ఆయన ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయం పాస్టర్ కె ఏసుదాస్,ఎంపీటీసీ సభ్యుడు అరవింద్ బాబు,పామర్రు మాజీ ఎండిఓ జుజ్జువరపు రామనాథం తదితరులు పాల్గొన్నారు. అనంతరం అదే గ్రామంలోని రాయవరపు ప్రమీల కు 30 వేల 395 రూపాయల సీఎంఆర్‌ఎఫ్ నగదు చెక్కును ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా తన చేతుల మీదుగా అందించారు. అలాగే గ్రామంలోని తుమ్మపూడి రాజు అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటుండగా ఆయన గృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ప్రచార కార్యదర్శి చాట్ల పెద్ద రమేష్ పాల్గొన్నారు.

అన్నసమారాధన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఆదివారం స్వామివారి దర్శనానికి భక్తుల తాకిడి అధికమైంది. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలను మెయిల్ అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వెంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణ నడుమ వైభవంగా వేద పండితులు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ అన్నస మారాధనను నిర్వహించారు. ఈ పూజల్లో అధికసంఖ్యలో పాల్గొన్న భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు.

రక్తదాన శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-ఉయ్యూరు : రక్తదానం చేసి మరొకరి ప్రాణం కాపాడివారమవుతామని, అన్నిదానాల్లో కెల్లా రక్తదానం గొప్పదని పమిడిముక్కల సీఐ చిట్టిబాబు అన్నారు. సామాజిక వేత్త బొమ్మారెడ్డి వెంకటరెడ్డి జన్మదినం పురస్కరించుకుని బీవీఆర్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పా టుచేసిన రక్తదాన శిబిరం శ్రీవిశ్వశాంతి విద్యాసంస్థల డైరెక్టర్ మాదల సూర్యశేఖర్తో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ సామాజిక సేవాకార్యక్రమా లు చేస్తూ తోచిన విదంగా తోడ్పాటు అందిస్తున్న వెంకటరెడ్డి జన్మదినం పురస్కరిం చుకుని రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీ యమన్నారు. రక్తదాన శిబిరంలో బీ వీఆర్ అభిమానులు, బీవీఆర్ యూత్ సభ్యులు, ఉత్సాహంగా పాల్గొనగా 112 మంది రక్తదానం చేశారు. శిబిరంలో 104వ సారి రక్తదానం చేయడానికి కర్ణాటక నుంచి ఓ అభిమాని వచ్చి రక్తదానం చేసి తన అభిమానాన్ని చాటుకున్నాడు. పొట్లూరి గోపాల కృష్ణమూర్తి, బీవీఆరయూత్ అధ్యక్షుడు శ్యామ్ పాల్గొని రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపారు.



రక్తదాన శిబిరం ప్రారంభిస్తున్న పమిడిముక్కల సీఐ చిట్టి బాబు, శ్రీవిశ్వశాంతి స్కూల్ డైరెక్టర్ సూర్యశేఖర్



సెయింట్ జాన్స్ స్కూల్ డైరెక్టర్ సాబుజాన్‌కు అవార్డు

ప్రజాశక్తి-బంటుమిల్లి : స్థానిక సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ డైరెక్టర్ సాబుజాన్‌కు ఏ. పి. ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకాకుళం జిల్లా నర్సన్నపేట పట్టణంలో జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి. సుబ్రమణ్య రాజు అప్సా ఎక్సలెన్సి ఇన్ లీడర్షిప్ అవార్డును అంద చేసారు. విద్యారంగానికి, అసోసియేషన్ కు అయన చేస్తున్న సేవలకు గాను తనకు ఈ అవార్డు లభించి నట్లు సాబుజాన్ తెలిపారు. అవార్డు పొందిన సాబుజాన్ ను పెడన నియోజకవర్గ శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎం. జనార్ధన రావు, రాష్ట్ర నాయకులు వి. సుందరరామ్, టి. సింహాచలం,అప్స రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, పాఠశాల ప్రిన్సిపాల్ జాన్సీ సాబు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.



మలబార్‌లో వజ్రాభరణాల ప్రదర్శన

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : ప్రముఖ వజ్రాభరణాల అమ్మకందారు మలబార్ గోల్డ్, డైమండ్స్ సంస్థ మచిలీపట్నం షోరూమ్‌లో ఆదివారం కొత్త ఆవిష్కరణ మైన్ డైమండ్స్‌ను ప్రారంభించినట్లు షోరూం హెచ్‌ఓడి నాశ్విక్ మార్కెటింగ్ హెడ్ వీరకృష్ణ తెలిపారు. ప్రపంచంలోని అతిపెద్ద, నమ్మకమైన బంగారు, డైమండ్ ఆభరణాల రిటైలర్లలో ఒకటైన మలబార్ గోల్డ్, డైమండ్స్, తమ తాజా నేచురల్ డైమండ్ ఆభరణాల సేకరణ ప్రదర్శనను మచిలీపట్నం షో రూమ్‌లో సామాజిక మధ్యమాల ద్వారా అత్యధికంగా ప్రభావితం చేస్తున్న శ్రీ లిఖిత ఆవిష్కరించారు. ఆధునిక శైలి, అభిరుచిని ప్రతిబింబించే ఈ సేకరణలో మినిమలిస్ట్ లగ్జరీకి కొత్త రూపాన్ని అందించినట్లు షోరూం ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైన్ డైమండ్ ప్రచార సందేశంగా ఇది ఆధునిక మహిళల శక్తి, అనేక రంగుల వ్యక్తిత్వం, శైలి, ఆత్మవిశ్వాసాన్ని సెలబ్రేట్ చేస్తోందనీ ప్రకటించారు. ఈ కలెక్షన్‌లో 2-ఇన్-1 రింగ్స్, జిప్పర్ స్టైల్ హారాలు, రొటేటింగ్ బాంగిల్స్, ఇటాలియన్ గొలుసులు వంటి సజనాత్మక నమూనాలు ఉన్నాయన్నారు. ముంబైలోని మలబార్ డైమండ్ డిజైన్ స్టూడియోలో తయారైన ఈ ఆభరణాలు ప్రతిరూపంలోనూ ఆధునికతను ప్రతిబింబిస్తాయన్నారు. 0.30 క్యారెట్ కి పైగా ప్రతి డైమండ్‌కి డబుల్ సర్టిఫికేషన్ ఉంటుందన్నారు. దేశవ్యాప్తంగా 250కి పైగా షోరూమ్‌లుతో పాటు 13 దేశాల్లో ఉన్న అంతర్జాతీయ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. మలబార్ తమ ప్రత్యేకమైన హామీల ద్వారా వినియోగదారులకు పూర్తి పారదర్శకత, జీవితాంతం ఉచిత మెయింటెనెన్స్, పాత బంగారానికి, డైమండ్‌లకు వంద శాతం ఎక్స్‌చేంజ్ విలువ, ఒక సంవత్సరపు ఉచిత బీమా లాంటి సేవలను అందిస్తుందన్నారు. ప్రతి ఆభరణం హెచ్‌యుఐడి-అనుగుణంగా ఉండడంతోపాటు, నైతికంగా పొందిన బంగారం, డైమండ్‌లతో తయారవుతుందన్నారు. లాభాల్లో ఐదు శాతంను విద్య, ఆరోగ్యం, పర్యావరణం, ఆహార నిధి, మహిళా సాధికారత తదితర రంగాల్లో సేవా కార్యక్రమాలకు వెచ్చిస్తోందన్నారు.

కొత్త పింఛన్లకు మోక్షమెప్పుడో?

ప్రజాశక్తి-వత్సవాయి

కొత్త పెన్షన్ల కోసం అర్హులకు ఎదురు చూపులు తప్పడంలేదు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్న కొత్త పెన్షన్లు మంజూరు కాకపోవడంతో అర్హులు కొత్త పెన్షన్ల కోసం ఎదురు చూస్తున్నారు. గ్రామ సచివాలయాల వద్దకు వెళితే వెబ్‌సైట్ ఓపెన్ అవ్వలేదని, ఇంకా సమయం పడుతుందని చెప్పడంతో నిరాశతో వెనుతిరుగుతున్నారు. కొత్త పింఛన్ మంజూరు కాకపోవడం, దరఖాస్తులు చేసుకున్న వారు సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

సామాజిక పెన్షన్‌లో భాగంగా వృద్ధులు, వితంతువులకు ప్రతినెల రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సామాజిక పెన్షన్‌లు వివిధ లబ్ధిదారులకు ఆసరాగా నిలుస్తున్నాయి. వీరంతా ప్రతి నెల ఒకటో తేదీన వచ్చే పెన్షన్ కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. వత్సవాయి మండలంలో 25 గ్రామ పంచాయతీలు, పెనుగంచిప్రోలు మండలంలో 17 గ్రామ పంచాయతీలు, జగ్గయ్యపేట మండలంలో 16 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అవుతున్నా కొత్త



పెన్షన్లు మంజూరు చేయకపోవడంతో వత్సవాయి, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట మండలాల్లో వేలాది మంది వేలాది మంది వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, వివిధ కళాకారులు పెన్షన్ అందక అవస్థలు పడుతున్నారు. కొత్త పెన్షన్లు పంపిణీ చేస్తామంటూ పాలకులు ఇచ్చిన హామీలు ప్రకటనలకే పరిమితమైంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదు. పింఛన్ పొందడానికి దరఖాస్తు చేసుకునేందుకు సచివాలయాలకు వెళితే కనీసం వెబ్‌సైట్ ఓపెన్ కావడంలేదు. ప్రస్తుతం వృద్ధుడైన భర్త చనిపోతే ఆ పెన్షన్ ఆయన భార్యకు అందజేరు. అదేగానీ ఇతర పెన్షన్లు మంజూరు చేయటం లేదు. బిసిలకు 50 ఏళ్లకే పెన్షన్, ఆడబిడ్డ నీది, నిరుద్యోగ భృతి, తదితర పథకాలు అమలు ఎక్కడ అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కూటమి నాయకులు స్పందించి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు కోరుతున్నారు.

హామీలు నెరవేర్చాలి : కంచర్ల నాగరాజు

కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అవుతున్నా కొత్త పెన్షన్లు ఊసే లేదు. బిసిలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని మోసం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావాలి : ఎన్ రాంబాబు మండల పరిషత్ కార్యాలయ అధికారి

కొత్త పెన్షన్లు దరఖాస్తు కోసం ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేదు. ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిన వెంటనే సైట్ ఓపెన్ అవుతుంది. అప్పుడే లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది.

చిన్నారికి పరామర్శ

ప్రజాశక్తి-వత్సవాయి



పెనుగంచిప్రోలు వైరల్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ విజయవాడ గవర్నమెంట్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న చిట్టిమళ్ళ గోపి కుమార్తె గీతా సహస్రను ఆదివారం జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పరామర్శించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఎమ్మెల్యేతోపాటు టిడిపి మండల అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్‌బాబు, నాయకులు లగడపాటి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

స్విమ్మింగ్‌లో జగ్గయ్యపేట విద్యార్థుల ప్రతిభ


ప్రజాశక్తి-జగ్గయ్యపేట: విజయవాడ ఎలైట్ స్విమ్మింగ్ ఫూల్ నందు వివిధ కేటగిరిలలో బాల బాలికలకు నిర్వహించిన ఈతల పోటీల్లో జగ్గయ్యపేట డ్రీమర్ స్విమ్మింగ్ అసోసియేషన్



బాల బాలికలు వివిధ విభాగాలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఆదిత్య బిర్లా పబ్లిక్ స్కూల్ విద్యార్థి సామినేని కార్తీక 100 మీటర బటర్‌ఫ్లై విభాగంలో పసిడి, 50 మిటర్ల బటర్‌ఫ్లై విభాగంలో పసిడి, 3.50 మిటర్ల బ్యాక్ స్ట్రోక్‌లో రజితం, చేగు పబ్లిక్ స్కూల్ విద్యార్థి కూచిపూడి రేవంత్ రామ్ 100 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్‌లో కాంస్యం, 50 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్‌లో కాంస్యం, వీర్ల హేమ శ్రీ సాయి 50 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్‌లో కాంస్యం మొత్తం 6 పతకాలు సాధించారు. పతకాలు సాధించిన బాల బాలికలను, వారి తల్లిదండ్రులను, కోచ్ పొట్టాబత్తిన సందీప్‌ను ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పొట్టాబత్తిన పాండురంగారావు, తదితరులు అభినందించారు.

చెక్కు అందజేత

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్ పరిధిలోని



పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ కింద, ఇబ్రహీంపట్నం శాఖ ద్వారా రూ.20 లక్షల చెక్కును ఎస్.వెంకటేశ్వర రావుకి అందజేశారు. ఆయన భార్య ఎస్.మేరీమ్మ విద్యుత్ షాక్‌కు గురై మరణించగా, ఆమె పేరిట ఉన్న పిఎఐ పాలసీ కింద ఈ బీమా మొత్తాన్ని శనివారం విడుదల చేశారు. సంబంధిత చెక్కును వెంకటేశ్వరరావుకు ఎస్‌బిఐ ప్రాంతీయ మేనేజర్ ఎన్.శ్రీనివాసరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ ఇబ్రహీంపట్నం శాఖ ప్రధాన మేనేజర్ వంశీధర్, సిబ్బంది సభ్యులు పాల్గొన్నారు.

లీగల్ సెల్ జనరల్ సెక్రటరీగా గోగిరెడ్డి

ప్రజాశక్తి-గంపలగూడెం: ఎన్టీఆర్ జిల్లా లీగల్ సెల్ (వైసిపి) సెక్రటరీగా స్థానికంగా ఉన్న గోగిరెడ్డి (అడ్వకేట్) కృష్ణారెడ్డి లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీగా నియమితుల య్యారు. ఈ సందర్భంగా జిల్లా లీగల్ అధ్యక్షుడు సాయిరాం, వైసిపి జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాసులకు కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



పాస్టర్ నల్లగట్ల మృతి

ప్రజాశక్తి-గంపలగూడెం: తోటమాలకు చెందిన నల్లగట్ల (పాస్టర్) ఆనందరావు (69) గుండెపోటుతో మతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు. ఆదివారం ఉదయం 7 గంటల సమయంలో ఒక్కసారిగా కుప్పకూలినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.





'సెంథిని' లారీలతో రోడ్డు ధ్వంసం

ప్రజాశక్తి-వీరులపాడు : ఎన్టీఆర్ జిల్లా వీరులుపాడు మండలంలోని జమ్మవరం, గండేపల్లి మధ్య ఉన్న రహదారి 'మృత్యువు రహదారి'గా మారింది. సెంథిని కంపెనీకి చెందిన భారీ లారీలు తరచుగా రాకపోకలు సాగించడంతో ఈ రోడ్డు పూర్తిగా ధ్వసమైంది. ఈ మార్గంలో ప్రయాణం చేయాలంటేనే వాహనదారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళలో ప్రయాణం ప్రమాదకరంగా ఉటుంది. పూర్తిగా ధ్వంసమైన రోడ్డులో ప్రయాణం చేయాలంటే ఏ క్షణంలో ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై బోడవాడ, జమ్మవరం గ్రామ ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఆర్‌అండ్‌బి అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. మరోవైపు సెంతిని కంపెనీ యాజమాన్యం రహదారికి మరమ్మతులు చేసేందుకు ముందుకు రావడంలేదు. జమ్మవరం, గండేపల్లి రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలని, కొత్త రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులు, అధికారులను కోరుతున్నారు.

వైసిపి జిల్లా అధికార ప్రతినిధిగా శ్రీనివాసు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: వైసీపీ ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధిగా కొండపల్లి మున్సిపాలిటీ వైసీపీ ఫ్లోర్ లీడర్ గుంజ శ్రీనివాసు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. నూతన అధికార ప్రతినిధిగా నియమితులైన శ్రీనివాసు ను పార్టీ పట్టణ నేతలు, కార్యకర్తలు అభినందించారు.



కోళ్ల వ్యర్థాల లారీ బోల్తా

ప్రజాశక్తి- నందిగామ : చందర్లపాడు మండలం గుడిమెట్లలో చెరువులకు కోళ్ల వ్యర్థాలను తీసుకువస్తున్న లారీ ఆదివారం బోల్తా పడింది. హైదరాబాద్–విజయవాడ – ఏలూరు లాంటి పెద్ద నగరాల నుంచి కోళ్ల వ్యర్థాలను తీసుకువచ్చి చెరువుల్లో కలుపుతున్నారు. చెరువు యజమానులు సైతం కోళ్ల వ్యర్థాలను తక్కువ ఖర్చుతో చేపల పెంపకం చేసి లాభాలు పొందుతూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. గత కొన్ని నెలలుగా చెరువులకు కోళ్ల వ్యర్థాలను వేస్తూ కలుషితం చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. గ్రామంలో వాహనాలు వెళ్తున్న సందర్భంలో వాసనతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు.

గురుధాంను సందర్శించిన పివి సింధు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేటలోని శ్రీ గురుధాం ధర్మక్షేత్రాన్ని ఆదివారం బ్యాట్మింటిన్ క్రీడాకారిణి పివి.సింధూ, దత్త దంపతులు కుటుంబ సమేతంగా సందర్శించారు. శివశ్రీ గెంటేల వెంకట రమణ దంపతులు వారిని సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. అనంతరం సద్గురు శ్రీ శివానంద మూర్తి భగవానుల పూజలు, పల్లకీ సేవల్లో సింధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుధాం సందర్శనం తనకెంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ విలువిద్యా విజేత గెంటేల ఆనంద్ శంకర్, హర్షిణీ దంపతులు పాల్గొన్నారు.

విజ్ఞాన్‌లో వైజ్ఞానిక ప్రదర్శనలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోనివిజ్ఞాన్ హైస్కూల్ విజ్ఞాన్ విహానిక ప్రోగ్రామ్ శనివారం ఉత్సాహ భరిత వాతావరణంలో జరిగింది. ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యార్థులు ప్రదర్శించిన సుమారు 70కు పైగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, వైజ్ఞానిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఒత్తిడితో ఉన్న విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలిగించే ఉద్దేశ్యంతో విజ్ఞాన్ విహానిక ప్రోగ్రామ్‌ను రూపొందించటం జరిగిందని స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి పేర్కొన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు ఎన్‌సిసి, ఐఐటిలలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల నిర్వహించిన డ్రాయింగ్, డిబేటింగ్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు..

సత్యమ్మ తల్లి దేవస్థానం చైర్మన్‌గా మాధవరావు

ప్రజాశక్తి- నందిగామ : అంబారుపేట శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి దేవస్థానం చైర్మన్‌గా మంచాల మాధవరావు ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు సమక్షంలో మాధవరావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా దేవస్థాన నూతన చైర్మన్‌కు, పాలకవర్గం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ మండల సభ్యులు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి, డిసి చైర్మన్లు రాచకొండ చంద్రశేఖర్, నెలకుదిటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - తిరువూరు : జనవిజ్ఞాన వేదిక తిరువూరు ఆధ్వర్యంలో తిరువూరు నాగార్జున పాఠశాలలో నిర్వహిస్తున్న బిపి, షుగర్, ఫిట్స్‌ల రెగ్యులర్ వైద్యశిబిరానికి ఆదివారం విశేష స్పందన లభించింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 1020 మంది రోగులతో వైద్య శిబిరం కిటకిటలాడింది. వైద్యులు పరీక్షించి రెండు నెలలకు సరిపడా మందులను అందచేశారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు సత్య తేజ, రవీంద్ర, లక్ష్మణ రావు, బి.అనిషా రాయ్, మదర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ టెక్నాలజీ విద్యార్థులు, జనవిజ్ఞాన వేదిక నాయకులు వాలంటీర్లుగా పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి-వత్సవాయి : పచ్చదనం పెంపుదల ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని పెనుగంచిప్రోలు తాశీల్దార్ శాంత లక్ష్మీ అన్నారు. వివరణ పరిరక్షణ సందర్భంగా స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తు తరాల వారు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వారిని సంరక్షించాలని అన్నారు. గ్రామ సర్పంచి వేల్పుల పద్మ కుమారి మాట్లాడుతూ గ్రామస్తులంతా మొక్కలు నాటడంతోపాటు వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి శ్రీను వైద్యాధికారి నాగలక్ష్మి డిప్యూటీ ఎంపీడీవో కే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు..

విద్యుద్ఘాతంలో గొర్రెలు మృతి

ప్రజాశక్తి-వత్సవాయి : విద్యుద్ఘాతంలో జీవాలు మృతి చెందిన సంఘటన వత్సవాయి మండ లంలోని అనిగండ్ల పాడు గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థాని కుల వివరాల ప్రకారం.. అనిగండ్ల పాడు గ్రామంలోని కామసాని రామకృష్ణకు చెందిన గొర్రెలు సమీపంలోని పొలంలో మేత కోసం తోలుకెళ్లారు. ట్రాన్స్‌ఫారం నుంచి వచ్చిన ఎర్త్ వైరు మూడు గొర్రెలకు తగలడంతో షాక్ గురై మృతి చెందాయి. గొర్రెల మృతితో సుమారు రూ.50 వేల వరకు వరకు నష్టం జరిగిందని, విద్యుత్ అధికారులు పట్టించుకోవడంలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు న్యాయం చేయాలని కోరారు.



ప్రజాశక్తి
జిల్లా వార్తలు 7
సోమవారం 20 అక్టోబరు 2025

బిబిఎ ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు



ప్రజాశక్తి-విజయవాడ : దీపావళి సందర్భంగా ది బెజవాడ బార్ అసోసియేషన్ లో ఆదివారం బి బి ఏ ప్రెసిడెంట్ ఏకే బాష ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెజవాడ బార్ ప్రాంగణాన్ని దీపాల రంగవల్లికలు తో అలంకరించి, లక్ష్మీదేవి పూజను నిర్వహించి బాణసంచా కాల్చి సందడి చేశారు. ఈ కార్యక్రమానికి రెండవ అదనపు జిల్లా జడ్జి ఏ సత్యానంద , జిల్లా జడ్జి సునీల్ కుమార్ , రెండవ సీనియర్ సివిల్ జడ్జి రెహానా బేగం హాజరై న్యాయవాదులతో కలిసి లక్ష్మీదేవి పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గహ నిర్మాణ , సమాచార మంత్రి కొలుసు పార్థసారథి హాజరై కోర్టులలో దీపావళి అందరూ కలిసి ఇలా పండగ చేసుకోవడం సమానత్వాన్ని సూచిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా బెజవాడ బార్ ప్రెసిడెంట్ ఏకే బాష మాట్లాడుతూ బాణసంచా కాల్చేటప్పుడు పెద్దవారు చిన్న పిల్లల్ని జాగ్రత్తగా చూడాలని ఎలాంటి ప్రమాదాలకు గురవకుండా ఆనందంగా పండగను జరుపుకోవా లన్నారు. అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. రెండవ అదనపు జిల్లా జడ్జి ఏ సత్యానంద మాట్లాడుతూ బాణసంచా కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు , బాణసంచా కాల్చేటప్పుడు కాటన్ దుస్తులు మాత్రమే ధరించాలని కోరారు. ఈ దీపావళి వేడుకలకు బార్ కౌన్సిల్ మెంబర్ చలసాని అజయ్ కుమార్ , హాజరతేయగుప్తా గవర్నింగ్ బాడీ ,సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొని దీపావళిని సంతోషంగా చేసుకున్నారు..



విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జడ్జి వందన

ఎంపి కేశినేని శివనాథ్ దీపావళి శుభాకాంక్షలు



ప్రజాశక్తి-విజయవాడ : తెలుగు ప్రజలం దరికీ దీపావళి పండుగ సందర్భంగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ దీపావళి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆదివారం ఎంపి కేశినేని శివనాథ్ ఒక ప్రకటన విడుదల చేశారు. 'వెలుగుల పండుగ దీపావళి – ప్రజల జీవితాల్లో సరికొత్త కాంతులు నింపాలి. ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య, సురక్షితంగా... ఈ వెలుగుల పండుగను జరుపుకోవాలి. ఈ దీపాల పండుగ ప్రజల జీవితాల్లో సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు, తీసుకురావాలి. వాతావరణ కాలుష్యం పట్ల అప్రమత్తంగా ఉండి పర్యావరణాన్ని రక్షించు కుందాం' అని ఎంపి కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు.



కిషోర్ ఎన్నిక

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : బ్రాహ్మణ పరిషత్ గన్నవరం నియోజకవర్గ కమిటీ అధ్యక్షులుగా కేవీఆర్. కిషోర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేసరపల్లి శివారు దుర్గాపురంలోని శ్రీకనకదుర్గమ్మ ఆలయంలో ఆదివారం బ్రాహ్మణ పరిషత్ కార్యవర్గ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా పరిషత్ గౌరవ అధ్యక్షులుగా పన్యారం విష్ణుమూర్తి, నాదిండ్ల మోహన్, ఉపాధ్యక్షులుగా గూడూరు వెంకట హనుమంతరావులను ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన అధ్యక్షులు కేవీఆర్. కిషోర్‌ను సభ్యులు దుశ్శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

చిన్నారులకు అరుదైన వైరల్ ఇన్ఫెక్షన్

- విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక చికిత్స



చిన్నారిని పరామర్శిస్తున్న ఎంఎల్ఎ తాతాయ్య

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : అరుదైన వైరల్ ఇన్ఫెక్షన్ కారణంగా చిన్నారులు నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పెనుగంచిప్రోలు లో నివాసం ఉంటున్న చిన్నారులకు కాళ్ళు, చేతులపై, భుజంపై బొబ్బలు పెద్ద స్థాయిలో వచ్చాయి. తీవ్ర ఇబ్బంది పడుతూ ఆదివారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. వారికి ఆసుపత్రిలో ప్రత్యేక చికిత్స అందిస్తున్నారు. 8 నెలల పాప, మూడు ఏళ్ల పాపకు ఈ వైరస్ సోకింది. దీనిని కాక్ సాకి వైరస్ గా పిలుస్తారని ఇది అంటువ్యాధి అని ముఖ్యంగా చిన్నపిల్లలకు ఒకరి నుండి మరొకరికి వచ్చే అవకాశం ఉందని వైద్యులు చెపుతున్నారు. ఎక్కువగా పశువుల నుండి సోకే అవకాశం ఉందని అంటున్నారు. ఈ వ్యాధి ప్రమాదకరం కాదుకానీ ఇతరులకు అంటకుండా జాగర్తలు తీసుకోవాలని వైద్యులు చెపుతున్నారు.

చికిత్స అందిస్తున్నాం : సూపరింటెండెంట్

ఈ వైరల్ ఇన్ఫెక్షన్ ఎక్కువగా అరుదుగా చిన్న పిల్లలకు వస్తుందని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎ.వెంకటేశ్వర రావు అన్నారు. వైరల్ ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ ఆసుపత్రికి రాగానే యాంటీబయాటిక్స్. ఇచ్చి చికిత్స అందిస్తున్నామని, చికెన్ ఫాక్స్ కు అందించే మెడిసిన్ దీనికి అందిస్తున్నామని అన్నారు. రెండు, మూడు రోజులలో తగ్గుతుందని ప్రమాదకరం కాదని అన్నారు. అయితే చిన్నారులు జాగర్తలు తీసుకోవాలని అన్నారు. ఈ వైరస్ ఎక్కువగా చిన్నపిల్లలకు వస్తుందని పిల్లలు పరిశుభ్రత పాటించాలని అన్నారు. అలాగే వద్దులు కూడా జాగర్తలు తీసుకోవడం అవసరం అన్నారు.

చిన్నారులను ను పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీరాంరాజగోపాల్ తాతయ్య

చిన్నారులను జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పరామర్శించారు.ఎమ్మెల్యే శ్రీరాంరాజగోపాల్ అక్కడే ఉన్న సూపర్‌డెంట్ తో మాట్లాడారు. ఇది వైరల్ ఇన్ఫెక్షన్ రెండు రోజుల్లో తగ్గిపోతుందని భయపడాల్సిన పనిలేదని డాక్టర్ ఆయనకు తెలిపారు.ె ఎమ్మెల్యే తో పాటు వరమర్శించిన వారిలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్‌బాబు తెదేపా నాయకులు లగడపాటి ప్రవీణ్ లు ఉన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-గుడివాడ : పోలవరపు అభిరామ్ జన్మదిన సందర్భంగా వృద్ధుల ఆశ్రమంలో భోజనాలు అందించడం గొప్ప విషయమని బిజెపి పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ(ఆర్‌కె) అన్నారు. ఆదివారం స్థానిక మందపాడులోని నిరాశ్రయుల కేంద్రంలో పోలవరపు అభిరామ్ జన్మదినం సందర్భంగా ఆశ్రమంలోని వృదు ధలకు భోజనాలను అందజేశారు. ఈ సందర్భంగా మాచర్ల రామకష్ణ(ఆర్‌కె) మాట్లాడుతూ అన్నదానం పరబ్రహ్మ స్వరూపం అనే నినాదంతో ఆకలితో ఉన్న అన్నార్తులకు ఆహారం అందజేయడమే లక్ష్యంగా సేవ చేస్తున్నా మన్నారు. ఎవరైనా పుట్టినరోజులు, పెళ్లిరోజులు, వివిధ కార్యక్రమాలు నిర్వహించే వారు మిగిలిపోయిన అహారం తమకు అందజేస్తే పేదలకు అందిస్తామన్నారు. లంకా రాంబాబు, గాదె చరణ్, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

డిఎ ప్రకటనపై ఉద్యోగ సంఘాల హర్షం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : దీపావళి కానుకగా నవంబర్ నెల నుంచి ఒక డిఏను విడుదల చేయడం, 60 రోజుల్లో హెల్త్ కార్డుల వ్యవస్థను సక్రమంగా నడిపిం చేందుకు కమిటీని ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించడం, ఆర్‌టీసీ ఉద్యోగుల ప్రమోషన్‌లపై వారం రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల ఏపీ ఎన్జీవోస్, ఏపీ జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో జిల్లా అధ్యక్షులు అకూరి శ్రీనివాసరావు కార్యదర్శి ఏ .వెంకటేశ్వర రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లి. కృష్ణా , జిల్లా కార్య వర్గ సభ్యులు శీలం రమేష్, ఎం. రజిని మరియు మచిలీపట్నం తాలూకా అధ్యక్షులు సి హెచ్. లక్ష్మణ రావు, కార్య దర్శి ,సి హెచ్ లక్ష్మి శ్రీనివాస్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పామర్రు :** ప్రభుత్వం వివిధ ఉద్యోగ సంఘాలలో డిమాండ్లుగా ఉన్న సమస్యలపై సానుకూలంగా స్పందించినందుకు ఏపీఎ న్జీవోస్ అసోసియేషన్ ఆదివారం తమ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ పామర్రు తాలూకా యూనిట్ ప్రెసిడెంట్ ఆకునూరి నగేష్ బాబు,కార్యదర్శి ఏ.రాము అభినందనలు తెలిపారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** ఆదివారం ఎన్జీవో హెూం వద్ద ఎన్జీవో అసోసియేషన్ డివి యూనిట్ అధ్యక్షులు ఎస్ సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు నాయకులు పాల్గొని ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్ తూర్పు కృష్ణా ఉపాధ్యక్షులు బి రాజేంద్రకుమార్, సంఘ సభ్యులు ఏ మస్తాన్, ఆర్ బాల, సిహెచ్ అమరావతి పాల్గొన్నారు .**ప్రజాశక్తి-గుడివాడ :** స్థానిక ఎన్‌జివో హెూమ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ గుడివాడ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు కెపి రావు, జి.రాజేంద్ర ప్రసాద్‌లు మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు డిఏ ప్రకటించడంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ గుడివాడ యూనిట్ ట్రెజరర్ బి.వి.ఆర్.వి ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ మహేష్, జాయింట్ సెక్రెటరీ ఎం.ఎన్ నాగకోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.





అవనిగడ్డ, గుడివాడల్లో మాట్లాడుతున్న ఉద్యోగ సంఘాల నాయకులు

విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి : జడ్జి

ప్రజాశక్తి- నందిగామ : గిరిజన సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలని నందిగామ అడిషనల్ కోర్టు జడ్జి జి. వందన పేర్కొన్నారు. నందిగామ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో (గర్ల్స్) మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థుల మేధస్సును పెంపొందించుటకు న్యాయ విజ్ఞాన సదస్సు శనివారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.వందన పాల్గొని మాట్లాడుతూ భారత అత్యున్నత రాష్ట్రపతి పదవి అలంకరించిన ద్రౌపతి ముర్మ్ కూడా గిరిజన స్థాయి నుండి భారతదేశం గర్వింప దగిన అత్యున్నతమైన స్థాయిలో ఉన్నారని గుర్తు చేశారు. అటువంటివారిని ఆదర్శంగా తీసుకొని విద్యలో రాణించి మంచి ఉన్నతమైన ఆశయాలు సాధించాలని కోరారు. హాస్టల్ పరిసరాలను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, నందిగామ బార్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బార్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ గూగుల్ రామారావు, కౌన్సిల్ నెంబర్ వేల్పుల కిషోర్, మా జీ ఏపీపీ నంద్రు శ్రీరామ్మూర్తి, కొమ్మినేని మౌళేశ్వరరావు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-నందిగామ : ఉమ్మడి జిల్లా ఉర్దూ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ అధికారిగా షకీలా బాధ్యతలు స్వీకరించారు. నందిగామ పట్టణ నివాసి షకీలా విజయవాడలో నివాసం ఉంటూ ఉర్దూ స్కూల్ టీచర్ గా కొనసాగుతున్న నేపథ్యంలో రీజినల్ జాయిన్ డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ కాకినాడ ఉత్తర్వులు మేరకు షకీలాను డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ ఉర్దూ విజయవాడ వారి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధిగా పాఠశాలల తనిఖీ, విద్యా కార్యక్రమాలు అమలు, విద్యార్థులకు అందించే సౌకర్యాలు, ప్రభుత్వ పథకాలతో పాటు విద్య ప్రాముఖ్యత, పాఠశాల వయసు పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేరేలా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఆమెను ఈ సందర్భంగా పలు విద్యా సంస్థలు, తోటి ఉపాధ్యాయులు అభినందలు తెలిపారు.

గ్లోబల్ బ్రాండ్స్‌లో శాంసంగ్ ఎలక్ట్రానిక్స్‌కు ఐదో ర్యాంక్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : : గ్లోబల్ బ్రాండ్ కన్సల్టెన్సీఇంటర్‌బ్రాండ్ ప్రకటించిన 'బెస్ట్ గ్లోబల్ బ్రాండ్స్' జాబితాలో తమకు 5వ ర్యాంక్ లభించినట్లు శాంసంగ్ రీజినల్ ఇంచార్జి. జె ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు . వరుసగా ఆరో ఏడాది కూడా ఇదే స్థానాన్ని నిలబెట్టుకోవడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం జాబితాలో, శాంసంగ్ 90.5 బిలియన్ డాలర్ల బ్రాండ్ విలువను నమోదు చేసింది. అని, 2020 నుండి ప్రపంచ టాప్-5లో స్థానం నిలబెట్టుకున్న ఏకైక కంపెనీగా శాంసంగ్ తన స్థానాన్ని పదిలం చేసుకుంది. అని తెలిపారు. ఇంటర్‌బ్రాండ్ ప్రకారం, శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ సానుకూల మూల్యాంకనానికి కంపెనీ అన్ని వ్యాపార విభాగాల్లో ఏఐ పోటీతత్వాన్ని బలోపేతం చేసుకోవడం, ఉత్పత్తుల మధ్య ఏకీకరణ ద్వారా వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచడం, ఏఐ సంబంధిత సెమీకండక్టర్లపై ప్రత్యేకంగా పెట్టుబడులు పెట్టడం. వినియోగదారు కేంద్రీకత బ్రాండ్ వ్యూహాన్ని అమలు చేయడం వంటి అంశాలు దోహదపడ్డాయి. అన్నారు.

ఐక్య ఉద్యమాలకు సన్నద్ధమవ్వాలి

- సిఐటియు తూర్పు నగర కమిటీ మహాసభలో శ్రీనివాస్ పిలుపు



ప్రజాశక్తి-విజయవాడ : ఉద్యోగ, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్య ఉద్యమాలకు సన్నద్ధం కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సిఐటియు తూర్పు నగర 16వ మహాసభ రాణిగారి తోట మన్నెండేవిడ్ నగర్ (వియంసి కమ్యూనిటీ హాల్)లో ఆదివారం జరిగింది. ఈ సభకు సిఐటియు నాయకులు బి చిన్నారావు, బెనర్జీ, ఈశ్వరరావు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ముందుగా సిఐటియు జెండాను సీనియర్ నాయకులు వై.యల్లారావు ఆవిష్కరించారు. సిపిఎం అఖిల భారత పూర్వ కార్యదర్శి సీతారామ్ ఏచూరి, కేరళ మాజీ సిఎం అచ్యుతానందన్, మునిసిపల్ రంగంలో విశేష సేవలందించి మృతి చెందిన మన్నెం డేవిడ్, ఆయా సంఘటనలో మృతి చెందిన యూనియన్ నేతలు, ఉద్యోగ, కార్మికుల మృతికి మహాసభ సంతాపం తెలిపింది. సభనుద్దేశించి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగ, కార్మికుల హక్కులు, సంక్షేమాన్ని హరించడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా మరిన్ని పోరాటాలకు సన్నద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాల వలన ఉద్యోగ, కార్మికుల హక్కులు ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన పన్నుల వలన దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్రమైన ప్రభావం చూపుతోందన్నారు. ఈ పన్నుల విధానాన్ని నిరసిస్తూ సోమవారం దీపావళి రోజున ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి, నిరసన తెలపాలని నాయకులకు పిలుపునిచ్చారు. దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చివేసి, ఉద్యోగ, కార్మికుల హక్కులను పూర్తిగా మోడీ ప్రభుత్వం మంటగలుపుతుందని విమర్శించారు. దేశంలోని వ్యవసాయ భూములు, ఆడవులు, ఖనిజసంపద, పరిశ్రమలు, ప్రతి ఒక్కటీ ఆదానీ, అంబానీలకు కారు చౌకగా కట్టబెడుతూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల సేవలో తరిస్తుందని దుయ్యబట్టారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ విజయవాడ తూర్పు సిటీ పరిధిలో సిఐటియు బలోపేతానికి నూతన కమిటీ విశేష కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. స్థానికంగా కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలిస్తూ, అధ్యయనం చేసి, వాటి పరిష్కారానికి ఉద్యమించాలని కోరారు. కార్మికవర్గానికి ఏదేని సమస్య ఉత్పన్నమయితే అది పరిష్కారమయ్యేంత వరకు పోరాడాలని కోరారు. శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ ఎ.కమల మాట్లాడుతూ ఉద్యోగ కార్మికుల హక్కులపై పోరాడితేనే తప్ప సమస్యలు పరిష్కారం కావన్నారు. అన్ని రంగాల్లో రోజు రోజుకు సమస్యలు పెరిగిపోతున్నాయని అన్నారు. వాటి సాధనకు నూతన కమిటీ రాజీలేని పోరాటం చేసి, యూనియన్ విస్తరణకు కృషి చేయాలన్నారు.

35 మందితో నూతన నగర కమిటీ

సిఐటియు తూర్పునగర నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా వి.బి.రాజు, యన్.నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోశాధికారిగా సిహెచ్ ఈశ్వరరావు ఎన్నిక కాగా, సహాయ కార్యదర్శులుగా పి.కృష్ణ, బి.బెనర్జీ, బి.రూబెన్, జె.రత్నకుమారి, తిరుపతమ్మ, ఉపాధ్యక్షులుగా ఎస్.జ్యోతిబస్, కె.రమణ, శ్రీలక్ష్మి, టి.చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. మొత్తం 35 మందితో నగర కమిటీ ఏర్పడింది. ఈ మహాసభలో సిఐటియు తూర్పు సిటీ కమిటీ మాజీ కార్యదర్శి ఎన్ కోటిబాబు, ఆయా రంగాలకు చెందిన నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



మహీ మధుర స్వరాలు...

అలరించిన దశావతారాలు...

విజయవాడ : మహీ స్వరాలు (సీజన్ –15) దసరా – దీపావళి సంబరాలు (గ్రాండ్ మ్యూజికల్ ఫెస్ట్) ఆదివారం గవర్నర్ పేటలోని బాలోత్సవ భవన్‌లో అంగరంగ వైభవంగా జరిగాయి. యాంకర్, సింగర్, ఆర్గనైజర్ మహేశ్వరి నిర్దేశకత్వంలో– అమ్మవారి దశావతారాలు వేషధారణలో (స్పెషల్ డ్రెస్ కోడ్) దీపావళి వెలుగులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.. దశావతారాల గెటప్ లో మౌనిక, చిన్ని, అనూరాధ, సంగీత, స్వాతి, హైమ, మాలతి, శైలజ, వెంకటలక్ష్మి, స్వరూప మెరిశారు. తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 60 మంది ఔత్సాహిక గాయనీ గాయకులు ఆలపించిన ఆయా చిత్రాల్లోని పాటలు ప్రేక్షకులను అలరించాయి. డాక్టర్ కొండిశెట్టి సురేష్ బాబు, టీవీ –2 గిరిధర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నిర్వాహకులు గాయకులందరికీ జ్ఞాపికలందించారు.

ఆశిష్ స్టూడియో వార్షికోత్సవం



విజయవాడ : స్థానిక గాంధీనగర్ లోని ఆశిష్ స్టూడియో ద్వితీయ వార్షికోత్సవం అదే స్టూడియోలో ఆదివారం రాత్రి ఉల్లాసంగా జరిగింది. వివిధ సంస్థల అధినేతలు, పలువురు గాయకులు స్టూడియో అధినేత సూర్యను అభినందించారు. చింతకాయల చిట్టిబాబు, బండారు నర్సింహారావు, బాలాజీకుమార్ తదితరులు స్టూడియో నిర్వాహకుల సేవల్ని ప్రస్తుతించారు. ఈ సందర్భంగా సినీ సంగీత విభావరి జరిగింది. పలువురు గాయనీ గాయకులు వివిధ చిత్రాల్లోని పసందైన పాటల్ని అలవోకగా పాడి ప్రేక్షకుల్ని అలరించారు.

ముత్తుస్వామి దీక్షితుల సంగీత స్వరార్చన



ప్రజాశక్తి – విజయవాడ అర్బన్ : సంగీత త్రిమూర్తులలో ఒకరైన ముత్తుస్వామి దీక్షితుల వారి ఆరాధన ఉత్సవం శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి ఆదివారం ఉదయం హనుమంతరాయ గ్రంథాలయం మినీ హాలులో జరిగింది. ఉత్సవంలో నగర నగరేతర కళాకారులు దీక్షితార్ కృతుల గానంతో, వాద్యంతో సుస్వరాల నాదాన్ని పండిస్తూ దీక్షితార్‌ను అర్చించారు. ఉదయం చిట్టా కార్తీక్ వీణ, సుబ్రహ్మణ్యరాజు వయోలిన్ వాదనంతో కార్యక్రమం ప్రారంభమైంది. వరుసగా శ్రీ సుబ్రహ్మణ్యమహతి సంగీత సమితి విద్యాపీఠం విద్యార్థులచే వీణా వాద్యం, గండూరి శ్రీనివాసమూర్తి విద్యార్థులచే వయోలిన్ వాద్యం, హరిద్ర మ్యూజిక్ అకాడమీ విద్యార్థుల గానం, మోదుమూడి సుధాకర్ విద్యార్థుల గానం, మల్లాది రవికుమార్ విద్యార్థుల గానం, ఘంటసాల వెంకటేశ్వరరావు సంగీత నత్య కళాశాల విద్యార్థుల గానం సాయంత్రం నుంచి మల్లాది కార్తీక త్రివేణి గానం, వామనరావు వేణువు, దేవిక, హాస, శ్రీమేథల గాత్ర త్రయం, అనన్య, అభిజ్ఞల గాత్రయుగళం, లాస్యప్రియ గానం, లక్ష్మీ మనోజ్ఞ, గాయత్రిల గాత్రయుగళం, ఆహ్లాద్, ఆముక్త ల గాత్రయుగళం, ప్రణాద్ గానం దీక్షితార్ కు నీరాజనాలర్పిస్తూ జరిగాయి. వీరికి వయోలిన్, మృదంగ, ఘటాలతో గండూరి శ్రీనివాసమూర్తి, మనసిజ, సుబ్రహ్మణ్యరాజు, కృష్ణ, ఫల్గుణ్, సురేష్, సూర్య, అరవింద్, కెఎస్ శర్మ, హరిబాబు, రామకృష్ణ, శరవణ, ప్రసాద్‌లు చక్కగా సహకరించారు. సుప్రసిద్ధ గాత్ర సంగీత విద్వాంసుడు మోదుమూడి సుధాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. పర్యవేక్షణ సివి రావు చేయగా నిర్వహణ రామలక్ష్మి చేశారు.

తెలుగు కళారత్నాలు అదరహో...



విజయవాడ : తెలుగు కళా రత్నాలు (సాంస్కృతిక సేవా సంస్థ) ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి గాంధీనగర్ వి.హెచ్.గ్రంథాలయంలో సినీ సంగీత విభావరి గ్రాండ్ గా జరిగింది. ప్రముఖ గాయకులు, సంస్థ ఎం.డి డాక్టర్ యు.వి.రత్నం, జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ ధనాశి ఉషారాణి (రచయిత్రి) పర్యవేక్షణలో ప్రముఖ ఔత్సాహిక, ప్రొఫెషనల్ గాయనీ గాయకులు ఆర్.మధుసూదన్ రావు, బండి ఈశ్వర్, దండు భాస్కర్, బ్రహ్మం, మాధవి, రూపసత్యశ్రీ, డి.ఎల్. కామేశ్వరి తదితరులు వివిధ చిత్రాల్లోని సోలో, డ్యూయెట్ హిట్ సాంగ్స్ పాడి ప్రేక్షకుల్ని అలరించారు. డాక్టర్ మహంతి వాసుదేవరావు సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అతిథులుగా జి.మురళీకృష్ణ, వై.శ్రీనివాసరావు, జి.శ్రీనివాస్, ఎం.వి.కేశవరెడ్డి స్మారక ఫౌండేషన్ (చిత్తూరు) చైర్మన్ శ్రీధర్ రెడ్డి, జొన్నలగడ్డ ధర్మారావు, జి.వి.రంగారెడ్డి పాల్గొని గాయనీ గాయకుల్ని, నిర్వాహకుల్ని అభినందించారు.

అలరించిన గాత్ర కచేరి

విజయవాడ : "స్వర తరంగిణి" ఆధ్వర్యంలో గాత్ర సంగీత కచేరి శ్రీ విద్యాభారతీ శ్రవణ సదనం.. శ్రీ శివరామకృష్ణ క్షేత్రం ప్రాంగణం (రామకోటి)లో ఆహ్లాదకరంగా, ప్రశాంత వాతావరణంలో– ఆద్యంతం ఆసక్తిదాయకంగా సాగింది. తిరుపతి కళాకారులు డాక్టర్ కొల్లూరు వందన (గాత్రం), డాక్టర్ కొమాండూరి వెంకటకష్ణ (వయోలిన్), కోటిపల్లి రమేష్ (మదంగం).. మార్టూరు హరిబాబు– ఘటం (గుంటూరు) ప్రదర్శనను పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు ఆనందించారు. సప్త స్వరములు.., తప్పులన్నియు తాళుకొమ్ము.., మీనాక్షి మేముదందేహి.., తత్వమెరుగ తరమా.., :నాడు ఆడిన మాట... ఇత్యాది సంకీర్తనలకు కళాకారులను ప్రేక్షకులు సుదీర్ఘ హర్షధ్వానాలతో అభినందించారు. సంస్థ గౌరవాధ్యక్షులు శ్రీనివాసమూర్తి, అధ్యక్షులు రామ సత్యనారాయణ పర్యవేక్షణలో కార్యక్రమం విజయవంతంగా సాగింది.

విజ్ఞాన్‌లో దీపావళి వేడుకలు

ప్రజాశక్తి–జగ్గయ్యపేట: దీపావళి పర్వదిన సందర్భంగా ఆదివారం సాయంత్రం స్థానిక విజ్ఞాన్ హైస్కూల్‌లో "దీపాల మహోత్సవం" నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి పండుగ విశిష్టతను వివరించారు. విద్యార్థులు తయారు చేసిన నరకాసురుని బొమ్మను కాల్చి దీపావళి ఇతివత్తాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలా చేశారు. ఈ కార్యక్రమంలో బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

కారు డ్రైవర్‌కు ఆర్థిక సాయం

ప్రజాశక్తి–జగ్గయ్యపేట: మండలంలోని బూదవాడ గ్రామానికి చెందిన జగ్గయ్యపేట కారు యూనియన్‌కు సంబంధించి సీనియర్ సభ్యుడు డ్రైవర్ శంకర్ నాయక్ అకాల మరణం చెందారు. ఆ కుటుంబానికి జగ్గయ్యపేట కార్ యూనియన్ సభ్యులందరూ కలిసి సుమారు రూ.53 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కారు యూనియన్ సభ్యులు కరీసే రమేష్, షేక్ సిరాజ్, జెట్టి సైదులు, మహ్మద్ యూసుఫుద్దీన్, పాల్గొన్నారు.

ట్రంప్ సుంకాలపై నిరసన



ప్రజాశక్తి– నందిగామ : అమెరికా ట్రెండ్ టారీఫ్ సుంకాలపై సిపిఎం నందిగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గాంధీ సెంటర్‌లో నిరసన తెలిపారు. సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కోట కళ్యాణ్ మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధం వలన మన దేశంలో వ్యవసాయ రంగాన్ని ధ్వంసం చేస్తుందన్నారు. పారిశ్రామికోత్పత్తిని దెబ్బతీస్తుందని, సేవారంగం గందరగోళంలో పడుతుందని తెలిపారు. మొత్తం ఆర్థిక సంక్షోభాన్ని తీవ్రతరం చేస్తుందన్నారు. రాష్ట్రంలో టెక్స్టైల్, గార్మెంట్, పట్టు వంటి రంగాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని తెలిపారు. దీంతో ఉద్యోగులు, కార్మికులు, మరోవైపు రైతాంగం రోడ్డునపడే పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నందిగామ పట్టణ కార్యదర్శి కటారపు గోపాల్, సిపిఎం నందిగామ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసీం, కరి వెంకటేశ్వరావు, జి. గోపినాయుక్, హస్సన్, బి. లాఆజర్, బత్తుల వెంకటేశ్వర్లు, చేరుకుమల్లి పిచ్చియ్య, పుల్లయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



దుర్గ గుడిలో యాత్రికుల రద్దీ

ప్రజాశక్తి – విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం యాత్రికుల రద్దీ కొనసాగింది. దీపావళి పండుగ నేపథ్యంలో వరుస సెలవు దినాలు కలసి రావడంతో ఇంద్రకీలాద్రి కి యాత్రికులు పోటెత్తారు. సర్వదర్శనం క్యూ లైన్ తోపాటు 100, 300, 500 రూపాయల టికెట్లు క్యూ లైన్లు రద్దీ కొనసాగింది. దీపావళి ముందు రోజున ధన త్రయోదశి పురస్కరించుకొని నూతన యాగశాలలో శ్రీ మహాలక్ష్మి యాగం ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ బొర్రా రాధాకష్ణ దంపతులు, ఈవో శీనానాయక్ దంపతులు వైదిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.